నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శనివారం 31 జనవరి 2026 | 13 పేజీలు

## కాంగ్రెస్ అభ్యర్థులను
# భారీ మోజార్టీతో గెలిపించండి

- ధర్మపురిపై కాంగ్రెస్ జెండా ఎగురాలే
- ధర్మపురి పట్టణంలో మంత్రి అడ్లూరి ఎన్నికల ప్రచారం
- కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు నాయకులు

**సూర్య ధర్మపురి**

మున్సిపాల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి ధర్మపురి పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడానికి అవకాశం కల్పించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ధర్మపురి పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పట్టణంలోని పలు వార్డులలో తిరిగి ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాలుగా ధర్మపురి పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. ధర్మపురి పట్టణం మరింత అభివృద్ధి చెందాలంటే మున్సిపాలిటిపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని అన్నారు. మొత్తం 15 వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. ధర్మపురి పట్టణంలో ఏర్పాటు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయాలను మంత్రి పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు (మిగతా 2లో)



## కోడ్ కూసినా
# నిద్రలేవని యంత్రాంగం..

- అమలుకాని ఎన్నికల నియమావళి
- కోడ్ అమల్లోకి వచ్చినప్పటికీ పట్టింపు కరువు..

**సూర్య మెట్‌పల్లి**

ఎన్నికల కోడ్‌ను అమలుచేయడంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నది. సాధారణ మున్సిపల్ ఎన్నికలకు జనవరి 27న షెడ్యూల్ విడుదల చేసింది దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన క్షణం నుండే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. దీనితో అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజలు నిలిపివేయడం ఇది వరకు ప్రారంభించిన శిలా ఫలకాలను మూసివేయడం, విగ్రహాలకి ముసుగులు తొడగడం లాంటి నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. కానీ కోడ్ కూసి నాలుగు రోజులు అవుతున్న అధికారులు మాత్రం ఎన్నికల నియమావళి పాటించడం లేదు. పట్టణంలో గతంలో పలు వార్డులలో అభివృద్ధి పనుల కోసం ఏర్పాటు చేసిన శిల పలకల ను అధికారులు మూసి వేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శి స్తున్నారు. ఇవే కాకుండా పలుచోట్ల రాజకీయ నాయ ుకులకు సంబంధించిన పోస్టర్లు, ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి. కోడ్ కూసి నాలుగు రోజులు అవుతున్న అధికారులు తమ విధుల్లో నిర్లక్ష్యం చూపిస్తుండడంతో ప్రజా ప్రతినిధులు ఎన్నికల కోడ్ ఉల్లంఘన చేస్తే చర్యలు తీసుకోవాల్సిన అధికారులే కోడ్ నియమాలు పాటించడం లేదని. ఇక ముందు (మిగతా 2లో)




## చివరి రోజు
# భారీగా నామినేషన్లు

- కార్యకర్తల కోలాహలం మధ్య అభ్యర్థుల నామినేషన్ల దాఖలు

**సూర్య కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

కరీంనగర్ కార్పొరేషన్ శుక్రవారం నామినేషన్ల చివరిరోజు పెద్ద సంఖ్యలో కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్. పార్టీలు, స్వతంత్రులు ఒక్కో వార్డు ఎక్కువ మంది ఆశావాహులు టిక్కెట్ కోసం తీవ్ర పోటీ నెలకొనగా నాయకులు కార్యకర్తలను బుజ్జగించే పనుల్లో తలమూనకలై ఉన్నారు.



# మొక్కులు చెల్లించేందుకు పోటెత్తిన భక్తులు


- జనసాంద్రంగా సమ్మక్క జాతర

**సూర్య హుజురాబాద్**

భక్తుల కోర్కెలు తీర్చే వనదేవతలైన సమ్మక్క - సారలమ్మలను దర్శించుకుని మొక్కులు అప్ప చెప్పేందుకు భక్తులు భారీ సంఖ్యలో రావడంతో హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద జరిగే సమ్మక్క జాతర జనసాంద్రంగా మారింది. ఈనెల 28 నుండి ప్రారంభమైన సమ్మక్క జాతర శుక్రవారం వనదేవతలు సమ్మక్క - సారలమ్మలు గద్దెపైకి చేరడంతో తల్లి బిడ్డలను దర్శించుకుని తమ కుటుంబాన్ని చల్లగా చూడాలని వేడుకోవడానికి భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. సమ్మక్క - సారలమ్మలను దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు భారీ సంఖ్యలో ఉండడంతో వారికి దర్శనం కావడానికి చాలా సమయం పట్టింది. సమ్మక్క - సారలమ్మ దర్శనం కోసం వచ్చే భక్తులు, శివసత్తుల పూనకాలతో సమ్మక్క జాతర ప్రాంగణ మంతా భక్తి భావంతో (మిగతా 2లో)







# మొక్కులు చెల్లించేందుకు పోటెత్తిన భక్తులు

**(మొదటి పేజీ తరువాయి)**

నిండిపోయింది. సమ్మక్క - సారలమ్మల దర్శించుకోవడానికి హుజురాబాద్ పట్టణం ఒకటే కాకుండా రంగాపూర్, రాంపూర్, కనుకుల గిద్దె, పెద్ద పాపయ్యపల్లి, చిన్న పాపయ్యపల్లి, ధర్మరాజు పల్లి, పెంచికల్ పేట, బోర్నపల్లి, కొత్తపల్లి, దమ్మక్కపేట, కేసీ క్యాంప్, ఎలబోతారం, సింగాపూర్, తుమ్మనపల్లి, తదితర గ్రామాల నుండి భక్తులు భారీగా వచ్చారు. గురువారం రాత్రి సమ్మక్క దేవత గద్దెపైకి రాగానే చాలా మంది భక్తులు తమ కుటుంబ సభ్యులతో వచ్చి రంగనాయకుల గుట్ట పరిసర ప్రాంతాల్లోనే బస చేశారు. శుక్రవారం తల్లి బిడ్డలను దర్శించుకుని తమ కుటుంబాన్ని చల్లగా కాపాడాలని వేడుకున్నారు.

**- భక్తుల కోసం ఏర్పాట్లు....**

సమ్మక్క - సారలమ్మ దర్శనం కోసం వచ్చే భక్తులకు జాతర కమిటీ, వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపాలిటి, విద్యుత్, పోలీస్ శాఖలు అన్ని రకాల ఏర్పాట్లను చేశారు. ట్రాఫిక్ జామ్ కాకుండా ఉండేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. శుక్రవారం మధ్యాహ్నం భారీ సంఖ్యలో భక్తులు తరలి రావడంతో సుమారు కిలోమీటర్ వరకు రంగనాయకుల గుట్టకు వచ్చే ప్రజలతో రోడ్డు కిటకిటలాడింది. మున్సిపాలిటీ సిబ్బంది సైతం ఎప్పటికప్పుడు జాతర పరిసర ప్రాంతాలు శుభ్రం చేశారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతర ప్రాంగణంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే భక్తులకు కావలసిన సమాచారాన్ని అందించేందుకు వ్యాఖ్యాతలుగా పంజాల రామనారాయణ గౌడ్, విష్ణుదాసు గోపాల్ రావు, దుర్గై రాజు, పెళ్లి సమ్మయ్య తదితరులు నిరంతరం పనిచేశారు.

## గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**- 2027 గోదావరి నదీపుష్కరాల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య మంథని**



గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని లోని ఆర్డిఓ కార్యాలయంలో 2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. కలెక్టర్ శ్రీ హర్ష మాట్లాడుతూ, 2027 జూన్ 26 నుంచి 2027 జూలై 7 వరకు గోదావరి నదికి 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా పుష్కరాలు జరుగుతాయని, దీనికి సంబంధించి మన జిల్లాలో భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు అవసరమైన ఘాట్ నిర్మాణం, రోడ్డు విస్తరణ, లైటింగ్, ఇతర ఏర్పాట్లు, ఆలయాల అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేసి వీలైనంత త్వరగా సమర్పించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, ఈఈ ఆర్ అండ్ బి భావ్ సింగ్, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా శ్రీనివాస్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**- భక్తులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, "శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు భక్తి, శ్రద్ధతో నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. స్వామివారి కృపతో రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థిస్తున్నాను. ఈ ఆలయం ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవడమే కాకుండా, గ్రామ అభివృద్ధికి కూడా తోడ్పడుతోంది" అన్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మ్యాకల మాళవిక శ్రీకాంత్, ఉపసర్పంచ్ గంగుల శ్రీనివాస్ రెడ్డి,దేవాదాయ శాఖ అధికారులు అనూష, రాజమౌళి,ఆలయ ఈవో వెంకన్న సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ రాజు, నాయకులు రాజనర్సింగరావు వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## జగిత్యాలలో బీజేపీ మున్సిపల్ ఎన్నికల విజయ శంఖారావం

**- హాజరైన ఎంపీ అరవింద్, రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



భారతీయ జనతా పార్టీ మున్సిపల్ ఎన్నికల విజయ శంఖారావం జగిత్యాల జిల్లా కేంద్రంలోని టౌన్ హాల్ లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి, మాజీ పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత, జిల్లా అధ్యక్షులు రాంచకొండ యాదగిరి బాబు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. బోగ శ్రావణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రముఖ వ్యాపారవేత్త కొండా అరుణ- లక్ష్మణ్, ఆరుముళ్ల హరి, పుప్పాల శ్రీనివాస్ భారతీయ జనతా పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## రిటైర్మెంట్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

**- టి జి యు ఎస్ జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు డిమాండ్**

**సూర్య కోరుట్ల రూరల్**

రిటైర్మెంట్ పొందుతున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని, డీఏ, పీఆర్సీ, అలాగే రిటైర్మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించాలని టీ జీ యు ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కోరుట్ల మండలంలో జడ్ పి హెచ్ ఎస్ ఏకిన్ పూర్ పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయుడు జుంబర్తి శంకర్ పదవీవిరమణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఏళ్ల తరబడి విద్యారంగానికి సేవలందించిన ఉపాధ్యాయులు పదవీవిరమణ సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనడం దురదృష్టకరమన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్సీ అమలు, ఇతర రిటైర్మెంట్ బకాయిలను ప్రభుత్వం ఆలస్యం చేయకుండా చెల్లించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులు మార్గం రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సేవలు సమాజానికి అమూల్యమైనవని, రిటైర్మెంట్ అనంతరం కూడా గౌరవప్రదమైన జీవనం సాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పదవీవిరమణ పొందుతున్న జుంబర్తి శంకర్ తన సేవా ప్రయాణాన్ని స్మరించుకుంటూ, సహచరుల సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలపై సంఘాలు ఐక్యంగా పోరాడితేనే న్యాయం సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి మండలాల విద్యాధికారులు నరేశం, శ్రీనివాస్, లక్ష్మి నారాయణలు,సోదర ఉపాధ్యాయ సంఘాల నాయకులు తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి రాజేష్,రాష్ట్ర నాయకులు బోనగిరి దేవయ్య, సిరిపురం రాజేష్, దీపక్ లు పాల్గొని పదవీవిరమణ పొందుతున్న శంకర్ ఉపాధ్యాయుడికి శుభాకాంక్షలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మోజార్టీతో గెలిపించండి

**(మొదటి పేజీ తరువాయి)**

ధర్మపురి పట్టణానికి చెందిన ఒడ్డెర యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఓల్లెపు శంకర్ రాజు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో ఒడ్డెర యువజన సంఘం ధర్మపురి మండల అధ్యక్షుడు తాపళ్ల శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. శంకర్ రాజుతో పాటు యువనాయకులు సంపంగి రవి, ఉప్పుల శివ, దండ్ల రాజేశ్, సంపంగిశేఖర్, సంపంగి సంజీవ్, రాజేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కోడ్ కూసినా నిద్రలేవని యంత్రాంగం..

**(మొదటి పేజీ తరువాయి)**

ముందు ఎన్నికల నియమావళిని అమలు చేయడంలో ఎంత వరకు శ్రద్ధ వహిస్తారో అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## వెంకట్రావుపల్లే లో పౌర హక్కుల దినోత్సవం.

**సూర్య.ఇల్లంతకుంట**




మండలం లోని వెంకట్రావు పల్లె గ్రామ సర్పంచ్ చల్ల నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ లపై జరుగుతున్న అంటరానితనం, కుల వివక్షత, అత్యాచారాలపై పౌర హక్కుల దినోత్సవ సందర్భంగా పంచాయతీ రాజ్, రెవెన్యూ, పోలీస్ సంబంధిత అధికారులు మాట్లాడుతూ కులం పేరుతో అత్యాచారాలు, కుల వివక్షత , అంటరానితనం చూపడం చట్టరీత్య నేరమన్నారు.గ్రామశీ లో కులాలకు అతీతంగా అందరు కలిసికట్టుగా పని చేసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ లపై కుల వివక్షత చూపటం, అంటరానితనంగా భావించటం చేస్తే మా దృష్టికి వస్తె చట్ట పరమైన చర్యలు తప్పవున్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్యం, న్యాయ హక్కులను ప్రజలకు తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏంపిఓ శ్రీనివాస్, ఆర్ఐ సంతోష్ , పోలీస్ రమణ రెడ్డి , జిపిఓ స్వప్న, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద రాజు, కార్యదర్శి ప్రియాంక, ఉప సర్పంచ్ అనగోని అవినాష్, వార్డు సభ్యులు మంద రేణుక, మంద అనిల్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థులకు భారీ మెజారిటీ

**- బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు**

**సూర్య మెట్‌పల్లి:-**

తమ పార్టీకి చెందిన మున్సిపల్ ఎన్నికల అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలవబోతున్నారని, మున్సిపల్ చైర్మన్ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు వార్డులకు చెందిన బీజేపీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసే ముందు బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘును కలిశారు. ఈ సందర్భంగా వారికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద బీజేపీ అభ్యర్థులు కలువగా వారికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. అనంతరం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తమ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని అన్నారు. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించి చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకుని మున్సిపల్ లో బీజేపీ జెండాను ఎగరేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎన్నికల ఇంచార్జీ అమ్దాపూర్ రాజేష్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, బొడ్ల ఆనంద్, కొయ్యల లక్ష్మణ్, న్యాయవాది బద్దం గంగాధర్, నాయకులు బొడ్ల అనిల్, ముక్క నరేష్, జెట్టి సతీష్, భోగ త్రిలోక్, జెట్టి రూపేష్ తదితరులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
శనివారం 31 జనవరి 2026



# ముగిసిన నామినేషన్ల పర్వం

**సూర్య సిరిసిల్ల టౌన్**

మున్సిపల్ పూరపోరులో మొదటి అంకం ముగిసింది. రెండు రోజులుగా కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియ నేటితో ముగిసాయి.ఇప్పటి వరకు సిరిసిల్ల మున్సిపాలిటీలోని 39 వార్డుల గాను 418 నామినేషన్లు దాఖలాయి.సిరిసిల్ల బల్దియా ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన మొదలు మూడు రోజుల్లో మున్సిపల్ పరిధిలోని 39 వార్డుల గాను 418 నామినేషన్లు దాఖలు అయ్యాయి.నామినేషన్లకు చివరి రోజు కావడంతో నేటి ఉదయం 10 గంటల నుండి మొదలుకొని సాయంత్రం ఐదు గంటల వరకు అభ్యర్థులు భారీ సంఖ్యలో తరలివచ్చి నామినేషన్లు దాఖలు







చేశారు.వివిధ వార్డుల నుండి పోటీ చేసే అభ్యర్థులు డప్పు చప్పులతో తన అనుచరులతో భారీ ఎత్తున ఊరేగింపుగా తరలివచ్చి సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్లు దాఖలు చేశారు.కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు మధ్య మూడవరోజు 268 నామినేషన్లు దాఖలు అయ్యాయి.కార్మిక క్షేత్రమైన సిరిసిల్ల పట్టణంలోని 39 వార్డుల నుండి ఔత్సాహికులు ఉత్సాహంగా నామినేషన్ వేశారు.ఐదు గంటలలోపు వచ్చిన అభ్యర్థులను మాత్రమే లోపలికి అనుమతించారు. నామినేషన్ల స్వీకరణకు పురపాలక సంఘం భారీ ఏర్పాట్లు చేసింది.రిటర్నింగ్ ఆఫీసర్గా ఆర్టీవో వెంకటేశ్వర్లు నామినేషన్ల ప్రక్రియను ఎప్పటికప్పుడు పరిశీలించారు.నామినేషన్లో స్వీకరించడానికి 39 వార్డులకు గాను 13 కౌంటర్లను ఏర్పాటు చేసి తగినంత సిబ్బందిని సమకూర్చారు.

నామినేషన్ సెంటర్కు వంద మీటర్ల దూరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. నామినేషన్లు వేసే అభ్యర్థితో పాటు మరో ఇద్దరికి మాత్రమే లోనికి అనుమతించారు.జిల్లా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్ర చారి,టౌన్ సీఐ కృష్ణ బందోబస్తు నిర్వహించారు.జిల్లా ఎన్నికల అబ్జర్వర్ శ్రీనివాస్ నామినేషన్ సెంటర్ను పరిశీలించారు.



# కేసీఆర్ని టచ్ చేయడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమే

**సూర్య బోయినపల్లి**

తెలంగాణ జాతి పిత, కోట్లాదిమంది ప్రజల ఆరాధ్యుడు  కేసీఆర్ పై రాజకీయ కక్షతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలను బోయినపల్లి మండలం తడగోండమాజీ సర్పంచ్ చిందము రమేష్ తీవ్రంగా ఖండించారు.కేసీఆర్ని టచ్ చేయడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమే రేవంత్ స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసి, దశాబ్దకాలం పాటు తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన మహానేత కేసీఆర్ .అలాంటి చరిత్రాత్మక నాయకుడిపై బురద చల్లాలని ప్రయత్నించడం సూర్యునిపై ఉమ్మి వేయడమే.పరిపాలనలో చేతకానితనంతో ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకు, సింగరేణి బొగ్గు కుంభ కోణం మరకల నుంచి దృష్టి మళ్లించేందుకు సిట్ పేరుతో నోటీసులు జారీ చేయడం రేవంత్ రెడ్డి చిల్లర, చౌకబారు రాజకీయాలకు పరాకాష్ట.ఇలాంటి రాజకీయ



వేధింపులతో మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొంద వచ్చని భావించడం రేవంత్ రెడ్డి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనం.చరిత్రను సృష్టించినవాడు కేసీఆర్ అయితే, ఆ చరిత్రను మలినం చేయాలని చూస్తున్న చరిత్రహీనుడు రేవంత్ రెడ్డి.అధికారం శాశ్వతం కాదు...అహంకారం అంతకంటే కాదు.తెలంగాణ సమాజమంతా కేసీఆర్  వెంటే ఉంది.మీ రాజకీయ వేధింపులకు భయపడే ప్రసక్తే లేదు.ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారు.

# హైకోర్ట్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న అడ్వకేట్, మాజీ ఎంపిపి

**సూర్య, ఇల్లంతకుంట**



తెలంగాణ హైకోర్ట్ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో భాగంగా రాజన్న సిరిసిల్లలో ఇల్లంతకుంట మాజీ వైస్ ఎంపిపి, అడ్వకేట్ సుదగోని శ్రీనాథ్ గౌడ్ ఓటు హక్కును శుక్రవారం వినియోగించుకున్నారు.

# మూడవ జాబితాను విడుదల చేసిన బిఆర్ఎస్

**సూర్య సిరిసిల్ల టౌన్**



భారత రాష్ట్ర సమితి సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల మూడవ జాబితాను శుక్రవారం విడుదల చేశారు. మూడు వార్డులు మినహా అన్ని వార్డులలో అభ్యర్థులను ప్రకటించారు.సిరిసిల్ల తెలంగాణ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి తుల ఉమా మూడవ జాబితాను విడుదల చేశారు. ఇప్పటికే రెండు విడుతల్లో వార్డు అభ్యర్థుల జాబితాను విడుదల చేయగా తాజాగా మూడో జాబితాను ఎనిమిది మంది అభ్యర్థులతో విడుదల చేశారు.ఈ సందర్భంగా తుల ఉమా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయ మాటలకు మోసపోకుండా అభివృద్ధి చేసిన కేటీఆర్ కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో భారత రాష్ట్ర సమితి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటీ నర్సింగరావు,జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి,కుంభాల మల్లారెడ్డి పాల్గొన్నారు.

# గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలి

**- ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు**

**సూర్య, ఇల్లంతకుంట**



గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ అచరణలో పెట్టి, సమాజభివృద్ధికి పాటుపడాలని ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సర్పంచ్ రాజు, నాయకులు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఈ సందర్భంగా సర్పంచ్ రాజు మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశ స్వాతంత్ర్య సాధనలో అహింస, సత్యం అనే మార్గాలను ప్రపంచానికి చాటిచెప్పిన మహానుభావుడని తెలిపారు.ఈ కార్యక్రమంలో  వార్డు మెంబర్లు రేగుల కార్తీక్, చేరాల వంశీకృష్ణ, అంతటి శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మామిడి నరేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎర్రోజు సంతోష్ కుమార్, మైనారిటీసెల్ మండల అధ్యక్షులు జమాల్, ఆర్యవైశ్య సంఘం నాయకులు అప్పయ్య సేటు, నార్ల రాంకిషన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూనబోయిన బాలరాజు, రవీందర్ రెడ్డి,పర్శరాం,అప్పయ్య సేటు, కూనబోయిన సుధాకర్, హైదర్ చంద్రయ్య, నర్సయ్య, అంజయ్య యువజన సంఘాల సభ్యులు ఎర్రోజు రవితేజ, తాటిపెల్లి శ్రీనివాస్, ఎలుక పవన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసికోల్లాసన్నీ కల్గిస్తాయి

**- సియం కఫ్ క్రిడలను ప్రారంభించిన సర్పంచ్, ఆధికారులు**

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో సీఎం కప్ పోటీలను గ్రామ సర్పంచ్ పులి సత్యం, ఎంపీడీవో ఎల్ రాధ, సీఐ వెంకటేశ్వర్లు,ఎస్సై రమేష్, మండల విద్యాధికారి వినయ్ కుమార్, లు శుక్రవారం రోజున ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలు వల్ల శారీరక దృఢత్వంతో పాటమానసికొల్లాసం కల్గుతుంది అని,క్రీడల ద్వారా మంచి దారిలో నడిచెందుకు సాదనంగా పనిచేస్తాయని అన్నారు.ఆటలు ప్రశాంత వాతావరణంలో జరుపుకుని, గెలుపు ఓటములు సమానంగా చూస్తూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బత్తుల క్రాంతి, మండల పరిషత్ సిబ్బంది పలువురు నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామిని సద్వినియోగం చేసుకోవాలి

**- సర్పంచ్ అరుకాల నవీన్ కుమార్**

**సూర్య, ఇల్లంతకుంట**



మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వం కల్పిస్తున్న గ్రామాభివృద్ధి క్రై,పనులను చేయుటకు గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అరుకాల నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని అనంతగిరి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను సర్పంచ్ నవీన్ కుమార్,ఉపసర్పంచ్ తిప్పరవేణి బాలకిషన్లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామస్థులు, పాల్గొన్నారు.

# ఇరానీ చాయ్ కొట్టును ప్రారంభించిన సర్పంచ్ పులి సత్యం

**సూర్య చందుర్తి**




చందుర్తి మరిగడ్డ ప్రధాన రహదారి పక్కన ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన హైదరాబాద్ ఇరానీ చాయ్ కేఫ్ ను గ్రామ సర్పంచ్ పులి సత్యం గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగాల తిరుమల్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మరిగడ్డ సర్పంచ్ దూది మనీషా-శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీమ్, గ్రామపుర ప్రముఖులు, యువకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్మీ పై శిక్షణ

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం రోజున ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆర్మీ ఆఫీసర్స్ విద్యార్థులందరికీ ఆర్మీ గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. ఆర్మీ ఎగ్జామ్స్కి ఏ విధంగా ప్రిపేర్ కావాలి ఎంత వయసు ఉండాలి ఎగ్జామినేషన్కి సంబంధించిన ప్రణాళిక. గూర్చి పూర్తి వివరణ ఇవ్వడం జరిగింది. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంది కాబట్టి అందరూ దేశ సేవ చేయడానికి సిద్ధంగా ఉండాలని అందుకు దేశ రక్షణలో భాగంగా ముందుకు రావాలని, ప్రొజెక్టర్ ద్వారా ప్రత్యక్షంగా విద్యార్థులకు వివరించడం జరిగింది. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్  విజయలక్ష్మి అధ్యాపక బృందం, ఆర్మీ ఆఫీసర్స్ని ఘనంగా సన్మానించడం జరిగింది. విద్యార్థులందరూ సంతోషం వ్యక్తం చేశారు.



# అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన మంత్రి అడ్లూరి

### - ప్రభుత్వ పరంగా అదుకుంటామని హామీ

**సూర్య ధర్మపురి**

జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో ఇటీవల అగ్ని ప్రమాదానికి గురైన స్టార్ బిర్యాణి సెంటర్ ను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రమాద వివరాలను మంత్రి తెలుసుకున్నారు. గతంలో బిర్యాణి సెంటర్ యాజమానికి సంబంధించిన టెంట్ సామాగ్రి సైతం అగ్ని ప్రమాదానికి గురి అయిందని, ప్రస్తుతం బిర్యాణి



సెంటర్ అగ్నికి ఆహుతి కావడంపై ఏమైనా కుట్ర దాగి ఉందో విచారణ చేపట్టాలని ధర్మపురి సీఐ రామ్ నర్సింహారెడ్డిని ఆదేశించారు. రెండు ప్రమాదాల్లో సుమారుగా రూ. 30 లక్షల ఆస్తి నష్టం జరిగిందని బాధితులు మంత్రి వద్ద మొరపెట్టుకున్నారు. ట్రాన్స్ కో సీఅండ్ఎండీతో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. వీరి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దినేష్, షబ్బీర్, కస్తూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# పెన్షనర్ల గోడు పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం

### - తొమ్మిదేళ్లుగా ఆదాయపు పన్ను మినహాయింపునకు పెన్షనర్ల ఆందోళనలు
### - ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టనున్న కొత్త ఆదాయపు పన్ను బిల్లు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఆదాయపు పన్ను చట్టం 1961 అనేది ఆరు దశబ్దాల క్రితం నాటిది కాగా 2026 ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో జరుగనున్న 2026-27కు సంబంధించిన బడ్జెట్ సమావేశంలో కొత్త ఆదాయపు పన్ను బిల్లును కేంద్రం ప్రవేశ పెట్టనున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో కొత్త ఆదాయపు పన్ను చట్టంలో నైనా తమను కరుణించి ఆదాయపు పన్ను చట్టం నుంచి తమను మినహాయిస్తారా? అంటూ కేంద్ర, రాష్ట్ర పెన్షనర్లు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. గత తొమ్మిది ఏళ్ళుగా రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో అన్ని జిల్లా లతో జగిత్యాల జిల్లాలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గౌరవ భృతిగా ప్రతి నెల ఇస్తున్న పెన్షన్ పై ఆదాయపు పన్ను మినహాయింపును కోరుతూ ప్రధాన మంత్రికి, కేంద్ర ఆర్థిక మంత్రికి పోస్టు కార్డులపై వినతులు



పంపుతున్నారు. కలెక్టరెట్, ఆర్డీవో కార్యాలయాల ఎదుట ధర్నాలు చేస్తున్నారు. పెన్షనర్ల కేంద్ర జేఏసి చైర్మన్ గాజుల నర్సయ్య ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా నుంచి జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా పెన్షనర్లు వ్యయ ప్రయాస లకు గురవ్వుతూ ఢిల్లీ వెళ్లి జంతర్ మంతర్ వద్ద ధర్నా లో పాల్గొంటూ కేంద్ర ఎంపీ లకు, మంత్రులకు పెన్షనర్ల కు ఆదాయపు పన్ను రద్దు చేయాలని, అలాగే లోక సభ లో 2025- 2026 ఆర్థిక బిల్లులో ఆమోదించిన పెన్షన్ సవరణ బిల్లు ను ఉపసంహరించాలని, పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలనే డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాలు అందజేస్తున్నారు.

**- ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలి**
**- హరి అశోక్ కుమార్**



రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రతి నెల ప్రభుత్వం ఇచ్చే గౌరవ భృతి పెన్షన్ పై ఆదాయపు పన్ను విధించడం సరికాదు. ఉద్యోగులకు సైతం ఆదాయపు పన్ను పరిమితి రూ. 30 లక్షలకు పెంచాలి. 2026 ఫిబ్రవరి 1 న పార్లమెంట్ లో ప్రవేశ పెట్టె కేంద్ర బడ్జెట్ లో పెన్షనర్లకు ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలి. అలాగే పాత పెన్షన్ దార్లకు నష్టం చేసే 2025-2026 ఆర్థిక బిల్లు లో చేసిన పెన్షన్ సవరణ లను ఉపసంహరించాలి. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తాం.

## మారేడు ఆకుపై అమ్మ వార్లు

**- చిత్రకారుడు కళాశ్రీ ప్రతిభ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాలకు చెందిన చిత్రకారుడు కళాశ్రీ గుండేటి రాజు మారేడు ఆకుపై సమ్మక్క సారక్క ప్రతిమలను తన కుంచెతో చిత్రీకరించాడు. శుక్రవారం ఇద్దరు సమ్మక్క సారక్కలు గద్దెపై కొలువుదీరిన సందర్భంగా భక్తి తో ఆకుపై గిసాను అని పేర్కొన్నారు. కళాకారుడి ప్రతిభకు పలువురు పట్టణ వాసులు అభినందనలు తెలియజేశారు.

## సీఎం కప్ క్రీడ పోటీలకు రామాజీపేట విద్యార్థుల ఎంపిక

**సూర్య,రాయికల్**

సీఎం కప్ జగిత్యాల నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలకు రామాజీపేట్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి తెలిపారు. అల్లీపూర్ గ్రామంలో జరిగిన మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో, అథ్లెటిక్స్ పోటీల్లో రామజీపేట్ విద్యార్థినిలు సత్తా చాటి, నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రామాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్, ఉపాధ్యాయులు, నాయకులు విద్యార్థినిలను అభినందించారు.



## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

**- అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి**
**- మున్సిపల్ నామినేషన్ కేంద్రాల సందర్శన**

**సూర్య జగిత్యాల**



మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కావడంతో, జిల్లాలోని జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి క్షేత్రస్థాయిలో సందర్శించి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి భద్రతాపరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని అభ్యర్థులు వారి అనుచరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా, శాంతిభద్రతల విఘాతానికి ప్రయత్నించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అదనపు ఎస్పీ వెంట డిఎస్పి రాములు, ఇన్స్పెక్టర్లు కరుణాకర్, అనిల్ కుమార్, ఎస్.ఐలు ఉన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్**

**సూర్య,రాయికల్**



రాయికల్ మున్సిపాలిటీలో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసి, నామినేషన్ ఫారాలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆయా వార్డులకు దాఖలైన నామినేషన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటిని, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దాఖలైన నామినేషన్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించి వెంట వెంటనే రోజు వారీగా టీ.పోల్ యాప్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, వారి సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలను పక్కాగా పాటిస్తూ, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించుటకు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ పరిశీలనలో రాయికల్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు, రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అందుబాటులో ఉండనున్న జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో జగిత్యాల జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులుగా ఖర్టాడే కాళీచరణ్ సుదామ రావు జగిత్యాల జిల్లాకు నియమించబడగా జగిత్యాలలోని అతిథి గృహంలో సోమవారం నుండి శుక్రవారం వరకు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు అందుబాటులో ఉంట్టరు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఎవరైనా ఎన్నికలకు సంబంధించి ఏవైనా అంశాలు మరియు విషయాల గురించి అతిథి గృహంలో నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. లేదా ఫోన్‌లో 7972697600 సంప్రదించగలరని తెలిపారు.

## ఆధార్ సెంటర్ ఆపరేటర్స్ అధిక ధరలు తీసుకుంటే కఠిన చర్యలు

**- జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




ఆధార్ సెంటర్ ఆపరేటర్స్ అధిక ధరలు తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత హెచ్చరించారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లాలోని ఆధార్ సెంటర్ ఆపరేటర్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధార్ ప్రైజ్ చార్ట్స్ & సైన్ బోర్డ్స్ ఉండాలని ఆధార్ నమోదు సవరణలు చేసే సమయంలో నిర్దేశించిన డాక్యుమెంట్లను మాత్రమే అప్లోడ్ చేయాలని సూచించడం జరిగింది. యుఐడిఏఐ ఆఫీస్ నిర్వహించే సర్వేలో అందరూ పాల్గొని ఫిబ్రవరి 5 వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇట్టి సమావేశంలో జగిత్యాల జిల్లా ఈ డి ఎం మమత, డిఎం చేతన్ జిల్లాలోని ఆధార్ సెంటర్ ఆపరేటర్లు పాల్గొనడం జరిగింది.

## గోదాం ప్రారంభం

**సూర్య బీర్పూర్**

తాల్ల ధర్మారం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం వ్యవసాయ అధికారి తిరుపతి పాక్స్ సిఈఓ రాజేందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చల్ల వినోద-లక్ష్మణ్, చిత్రవేణి గూడెం సర్పంచ్ చిక్రమ్ మారుతీ, కమ్మునుర్ సర్పంచ్ తోట శ్రీనివాస్. డైరెక్టర్



ఏనుగు జోగిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు నల్ల మహిపాల్ రెడ్డి, నారపాక రమేష్, జూపెల్లి మల్లేష్, వార్డ్ మెంబెర్స్ సత్యం రెడ్డి, శ్రీనివాస్, శేఖర్, నర్సింగ్, జగదీష్, పాక్స్ మాజీ డైరెక్టర్ లు సత్యనారాయణ, నడిపిరాజాం రైతులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com




## నీరుకుల్ల సమ్మక్క సారలమ్మ జాతరకు
# కోటి రూపాయలతో నూతన తారు రోడ్డు

**- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**సూర్య- సుల్తానాబాద్**

సమ్మక్క సారలమ్మ దీవెనలతో రైతులు, ప్రజలు పాడిపంటలతో, సుఖ సంతోషాలతో విరజిల్లుతూ జీవించాలని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శుక్రవారం మండలం లోని గర్రెపల్లి, నీరుకుల్ల, తొగర్రాయి గ్రామాల్లో సమ్మక్క, సారలమ్మల జాతర మహోత్సవం సందర్భంగా గద్దెలపై కొలువు తీరిన వనదేవత లకు, గోవిందరాజు, పడిగిద్ద రాజు గద్దెలను ఎమ్మెల్యే విజయ రమణారావు మొక్కులు చెల్లిం చుకున్నారు. గర్రెపల్లి, నీరుకుల్ల, తొగర్రాయి గ్రామాల్లో అమ్మవార్లకు నిలువెత్తు బంగారాన్ని



సమర్పించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ఆయా గ్రామాలలో అధికార యంత్రాంగం భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కోటి రూపాయల వ్యయంతో నీరుకుల్ల జాతర వరకు తారు రోడ్డు నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీరుకుల్ల జాతర కమిటీ చైర్మన్ పొన్నం చంద్ర య్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, కల్లేపల్లి జానీ, చిలుక సతీష్, పలు గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకు లు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం ఇచ్చే నిధులకు ఆశపడి హుటాహుటిన పురపాలక ఎన్నికలు

**-నీతి, నిజాయితీ, అభివృద్ధే లక్ష్యంగా పనిచేసే బిజెపి ని ఆదరించండి -బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు**

**సూర్య-గోదావరిఖని**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధుల కోసం మాత్రమే హుటాహుటిన పురపాల క సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తుందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆ పార్టీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఇంచార్జ్ డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో, ప్రస్తుత రెండేళ్ల కాంగ్రెస్ పార్టీ హయాంలో రాష్ట్రంలో ని పురపాలక సంఘాల అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచుల కు గత పాలకులు చేసిన పనులకు డబ్బులు చెల్లించేందుకే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బులు సరిపోతున్నాయని, ఇప్పుడు కూడా పురపాలక సంఘాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధుల కోసం ఆశపడి రాష్ట్ర ప్రభుత్వం హుటాహుటిన ఎన్నికలు నిర్వహిస్తుందని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పురపాలక సంఘాల పరిధిలో కాంట్రాక్టర్లు చేసిన అభివృద్ధి



పనులకు రూ.46 వేల కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించాల్సి ఉంది అని, రాష్ట్ర ప్రభుత్వం వీటిని చెల్లించకపోతే ఆ కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉందని ఆందో ళన వ్యక్తం చేశారు. ఇప్పటికే మాజీ సర్పంచులు చేసిన పనులకు డబ్బులు రాక ఆత్మహత్యలు చేసుకుంటుండగా భవిష్యత్తులో ఇంకా గడ్డు పరిస్థితులు వచ్చే ప్రమాదం ఉంది అని, చెత్తను సైతం అమ్ముకునే దౌర్భాగ్య పరిస్థితులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తుం దని ఆరోపించారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన నుంచి ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వరకు జరుగు తున్న స్మార్ట్ సిటీ, అమృత్ లాంటి పథకాలకు కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇస్తుందని, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల ద్వారానే పుర పాలక సంఘాలలో అభివృద్ధి పనులు జరుగుతు న్నాయి అనే వాస్తవ విషయాన్ని ప్రజలు గమని ంచాలని ఆయన కోరారు. ఈ పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే వచ్చేది ఏమీ లేదని, బిజెపి అభ్యర్థులను గెలిపించుకుంటే కేంద్ర ప్రభుత్వం నుండి మరిన్ని నిధులు తీసుకువచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బిజెపి పార్టీ 60 డివిజన్ లలో ఒంటరిగా పోటీ చేస్తుందని, గెలుపు లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని, బిజెపి పార్టీని ప్రజలు ఆశీర్వది ంచాలనికాసం వెంకటేశ్వర్లు కోరారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో బిజెపి పార్టీ జిల్లా అధ్య క్షుడు కర్రె సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు రాజమౌళి గౌడ్, రాజేందర్, హనుమంతు గౌడ్, కందుల సంధ్యారాణి, సోమారపు లావణ్య, కోమల్ల మహేష్, కాసిపేట శివాజీ, కుమా రస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 2 నుండి మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీలను మండలం లోని అప్పన్నపేట జిల్లా పరిషత్ పాఠశా లలో ఫిబ్రవరి 2, 3 తేదీలలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సీఎం కప్ నిర్వహణ పై మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ బాలురు, బాలికలకు వేరువేరుగా కబడ్డీ కోకో వాలీబాల్, అథ్లెటిక్స్ ఆటలు ఉంటాయని, ఇందులో ఎంపికైన వారికి జిల్లా స్థాయి పోటీలకు అవకాశం ఉంటుందని తెలిపారు. క్రీడలో పాల్గొనేవారు సీఎం కప్ రిజిస్ట్రేషన్ ఫామ్ తో పాటు ఆధార్ కార్డు వెంట తీసుకుని రావాలని సూచించారు. రిజిస్ట్రేషన్ లేని వారికి ఆటలో పాల్గొనే అవకాశం లేదని అన్నారు. మరిన్ని వివరాల కోసం క్లస్టర్ ఇన్చార్జి , ఫిజికల్ డైరెక్టర్ సురేందర్ ( సెల్. 8008816932), అంతేకాక ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు ఈ నెల 31 సాయంత్రం లోపు కూడా వివరాలు అందజేయవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఎంఈఓ సురేంద్ర కుమార్, రూరల్ ఎస్సై మల్లేశం, డిప్యూటీ తహసిల్దార్ విజయేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముని అడుగుజాడల్లో నడవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



గాంధీజీ అడుగుజాడల్లో నడిచే బాధ్యత అందరిపై ఉందని కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయ ణ గౌడ్ పేర్కొ న్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్క రించుకొని మండల కేంద్రం లోని అంగడి బజార్లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం కోసం శాంతియుతంగా పోరా డిన మహాత్ముడు గాంధీ మహాత్ముడు అని పేర్కొన్నారు. ఆయన పోరాటం తోనే స్వాతంత్రం వచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఉప సర్పంచ్ రఫీక్ సోహెల్, మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎమ్. డి ముస్తాక్, హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారపల్లి సతీష్ గౌడ్, వార్డు సభ్యులు మేరుగు కుమార్, నాయకులు నగునూరి నర్సయ్య గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## మొక్కులు చెల్లించుకున్న జీఎం మధుసూదన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని గుండారం, పెంచికలపేట గ్రామాల్లో కొనసాగుతున్న శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లి జాతరల వద్ద భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. గత రెండు రోజులుగా బుధవారం సారలమ్మ తల్లి గద్దెకు రాగా గురువారం సమ్మక్క తల్లి గద్దెకు వచ్చింది. గత రెండు రోజులుగా ఆయా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. చివరి రోజు శు క్రవారం రోజున భారీ ఎత్తున భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో భాగంగా సింగరేణి సంస్థ ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్, కమాన్ పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతి, ఎంపీడీవో సాధినేని ప్రియా ంక, ఎంపీ ఓ సౌమ్య, ఆర్ ఐ ప్రవంతి, జూనియర్ అసిస్టెంట్ సముద్రాల కిరణ్ కుమార్, తదితరులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో భాగంగా గుండారం జూలపల్లి పేరపల్లి రొంపి కుంట 18 లైన్ కాలనీ, సెంటినరీకాలనీ, తదితర ప్రాంతాల నుంచి భక్తులు భారీ ఎత్తున హాజరయ్యారు.

## విద్యుత్ స్తంభం తొలగింపు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో నిరుపయో గంగా ఉన్న విద్యుత్ పోల్ ను వార్డు గుంజపడుగు నవీన్ చొరవతో విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది తొలగించారు. రెండవ వార్డు పరిధిలో విద్యుత్ స్తంభం నిరుపయోగంగా ఉండడంతో వార్డులోని ప్రజలు రెండవ వార్డు సభ్యులు గుంజపడుగు నవీన్ కు తెలపడంతో అప్పటికప్పుడే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి రోడ్డుపై నిరుపయోగంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించారు. దీంతో స్థానిక వార్డు సభ్యులు నవీన్ కు ఆ వార్డు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## కుల వివక్షతను వీడండి...లేకపోతే కఠిన చర్యలు తప్పవు

**-తహసీల్దార్ ముస్త్యాల వాసంతి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

గ్రామాల్లో కుల వివక్షత చూపితే కఠిన చర్యలు తప్పవు అని కమాన్ పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతి హెచ్చరించారు. పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం కమాన్ పూర్ మండల కేంద్రం లోని ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని తహసీల్దార్ ముస్త్యాల వాసంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో రెండు గ్లాసుల పద్ధతి దళితులకు ఆలయాల ప్రవేశం పై ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికి కూడా కొన్ని గ్రామాల్లో కుల వ్యవక్ష కనిపిస్తోందని అటువంటి వాటిని రూపుమాపాలని తాసిల్దార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు ఇరుగు రాళ్ల భాగ్యలక్ష్మి మాట్లాడుతూ... ఎస్సీ ఎస్టీ కేసులను నీరు కార్చకూడదని పేర్కొన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీ అబద్దాల కేసులు పెట్టకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఏఎస్ ఐ బాలాజీ, కార్యదర్శి, ఉప సర్పంచ్ రఫీక్ సోహెల్, ఆర్ ఐ ప్రవంతి,వార్డు సభ్యులు మెరుగు కుమార్ , పచ్చునూరి రాజ్ కుమార్ , తోటి రాజు తో పాటు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు



# చివరి రోజు మున్సిపాలిటీల్లో భారీగా నామినేషన్లు

## - కార్యకర్తల కోలాహలం మధ్య అభ్యర్థుల నామినేషన్ల దాఖలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల, మెట్పల్లి, రాయికల్ మున్సీపాలిటిల్లో శుక్రవారం నామినేషన్ల చివరిరోజు పెద్ద సంఖ్యలో కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్. పార్టీలు, స్వతంత్రులు ఒక్కో వార్డు ఎక్కువ మంది ఆశావాహులు టిక్కెట్ కోసం తీవ్ర పోటీ నెలకొనగా నాయకులు కార్యకర్తలను బుజ్జగించే పనుల్లో తలమూనకలై ఉన్నారు. జగిత్యాల మున్సిపల్‌లో పరిస్థితి మరోలా ఉన్నది. ఎమ్మెల్యే, మాజీ మంత్రి మధ్య పచ్చగడ్డి వేస్తే బగ్గుమానేలా ఉండగ ఇక్కడ ఎవరికీ పార్టీ బీ ఫారాలు అధిష్టానం ఇస్తుందో నని ఆశవాహుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొన్నప్పటికీ పోటా పోటీగా అభ్యర్థులు నామినేషన్లు వేశారు. జగిత్యాల పట్టణంలోని 22 వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్తిగా చిట్ల అంజన్న,చిట్ల లతలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు వెంటారాగా నామినేషన్లు దాఖలు చేశారు. జగిత్యాల మున్సిపల్ 48 వ వార్డు బిజెపి అభ్యర్థిగా కొండా అరుణ - లక్ష్మణ్ లు పెద్ద ఎత్తున వార్డ్ ప్రజలు వెంటారాగ నామినేషన్ దాఖలు చేశారు. అరుణ ఇంటి నుండి ర్యాలీ గా బయలుదేరి టవర్ సర్కిల్ మీదుగా తహసిల్ చౌరస్తా, ఓల్డ్ బస్టాండ్ నుండి నామినేషన్ కేంద్రమైన మెప్మా కార్యాలయంలో కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య నామినేషన్ పత్రాలు అధికారులకు అందజేశారు. 26 వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్తిగా సిరిపురం ఉషశ్రీ జితేందర్, ఇంకా వివిధ వార్డుల నుండి జంగిలి ఓంకార్, బద్దం లత జగన్మోహన్ రెడ్డి, పద్మ, మున్నా, డబ్బు అఖిల రెడ్డి, పిప్పరి అనిత, బొల్లి శేఖర్,శివకేసరి బాబు, అల్లాల రమేష్ రావు, చెట్టే గంగాధర్, ధర్మేందర్, సమిండ్ల వాణి, కొక్కు గంగాధర్, తదితరులు నాయకులు, కార్యకర్తలు వెంటారాగా అభ్యర్థులు నామినేషన్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు అందజేశారు.

# వీణవంక జాతరపై హైకోర్టు తీర్పును ఎమ్మెల్యే గౌరవించాలి

## - యుప్ టివి సిఈఓ ఉదయానంద రెడ్డి

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో సమ్మక్క- సారలమ్మ జాతర నిర్వహణ ఉద్రిక్తంగా మారింది. దశాబ్దాలుగా తమ కుటుంబం నిర్వహిస్తున్న జాతరలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జోక్యం చేసుకోవడం పై యుప్ టివి సీఈఓ పాడి ఉదయానంద రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ ఎమ్మెల్యే వ్యవహరించడం సరికాదని ఆయన మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. వీణవంక మండల కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించిన ఉదయానంద రెడ్డి మాట్లాడుతూ... 1976లో తన తాత పాడి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వీణవంకలో మొదటిసారిగా సమ్మక్క - సారలమ్మ జాతర ప్రారంభమైందని గుర్తు చేశారు. గత 50 ఏళ్లుగా తమ కుటుంబమే ఈ జాతరను సొంత పట్టా భూమిలో నిర్వహిస్తోందని ఆయన వెల్లడించారు. జాతర స్థలం ఎండోమెంట్ భూమి అంటూ కొందరు అధికారులు తప్పుడు నివేదికలు ఇచ్చారని, అయితే తాము హైకోర్టును ఆశ్రయించగా కోర్టు తమ కుటుంబ సభ్యుల సమక్షంలోనే జాతర నిర్వహించాలని అనుకూలంగా తీర్పు ఇచ్చిందని ఆయన తెలిపారు. వనదేవత సమ్మక్క వచ్చే సమయంలో ఎమ్మెల్యే ఇంటి ముందు 40 నిమిషాల పాటు ఆపినప్పటికి, హైకోర్టు తీర్పును ధిక్కరించి ఎమ్మెల్యే కుటుంబం గద్దెపై కూర్చోవడం దారుణమన్నారు. విధుల్లో ఉన్న సిపిని, ఒక మహిళా పోలీస్ అధికారిని ఎమ్మెల్యే తిట్టడం అన్యాయమని మండిపడ్డారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి తన తాత పాడి సుధాకర్ రెడ్డి పేరు వాడుకునే హక్కు లేదని, తెలంగాణ ఉద్యమంలో రాళ్లు వేసిన చరిత్ర కౌశిక్ రెడ్డిదని ఉదయానంద రెడ్డి ఎద్దేవా చేశారు. ఏ పార్టీలోకి వెళ్తే ఆ పార్టీ నాశనం అవుతుందని విమర్శించారు. ముందే గొడవ జరిగే అవకాశం ఉందని కేసీఆర్, కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లామని... కౌశిక్ రెడ్డికి తన తాత పేరును ఎవరు ఆపాదించారో కేసీఆర్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన ఎమ్మెల్యే, జాతరను అడ్డుకోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పాడి రాజి రెడ్డి, పాడి బ్రహ్మానంద రెడ్డి,పాడి రఘునందన్ రెడ్డి, పాడి కళ్యాణ్ రెడ్డి,పాడి సుధాకర్ రెడ్డి, పాడి త్రిగుణ సేన రెడ్డి, చింతల బాలాజీ రెడ్డి పాల్గొన్నారు.

# వనదేవతలకు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ప్రత్యేక పూజలు

**సూర్య, వీణవంక**

'మినీ మేడారం'గా ప్రసిద్ధి చెందిన వీణవంక మండల సమ్మక్క - సారలమ్మ జాతరలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ శుక్రవారం సందడి చేశారు. అర్ధ శతాబ్దానికి పైగా చరిత్ర కలిగిన ఈ జాతరను దర్శించుకున్న ఆయన, వనదేవతలకు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ముఖ్యంగా రైతాంగం, యువత, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ జాతర కేవలం వేడుక మాత్రమే కాదని, ప్రాంతీయ సంస్కృతికి, గిరిజన సంప్రదాయాలకు నిలువుటద్దమని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. రోజురోజుకీ భక్తుల రద్దీ పెరుగుతుండటం జాతర ప్రాధాన్యతను చాటుతోందని ఆయన అభిప్రాయపడ్డారు."తరతరాలుగా ప్రజల విశ్వాసానికి కేంద్రంగా నిలుస్తున్న ఈ జాతర, ఆధ్యాత్మిక వాతావరణంలో శాంతియుతంగా కొనసాగడం శుభపరిణామం అని ఎమ్మెల్సీ అన్నారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా స్థానికులు, నిర్వాహకులు చేసిన ఏర్పాట్లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ లను దర్శించుకున్న మంత్రి అడ్లూరీ

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలం రాజారాంపల్లి లోని సమ్మక్క సారలమ్మ జాతరకు సంక్షేమ శాఖ. మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ కి జాతర కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మండలంలోని రాజారాంపల్లిలో సమ్మక్క సారలమ్మ, లకు మంత్రి లక్ష్మణ్ కుమార్ ఎత్తు బంగారం సమర్పించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజారాంపల్లి అభివృద్ధికి 10 లక్షల రూపాయలు నిధులు కేటాయిస్తానని మంత్రి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మద్దుల గోపాలరెడ్డి,ఉమ్మడి మండల



కాంగ్రెస్ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, సర్పంచ్ లు సంఘ రమేష్, కందికట్ల అమృత రాజేష్, జి రెడ్డి మహేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్, పోలోజి శ్రీనివాస్, సమ్మక్క సారల క్క, జాతర కమిటీ చైర్మన్ శైలేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామీణ మండల స్థాయి సీ.ఎం. కప్ క్రీడల ప్రారంభం

**సూర్య, రాయికల్**



మండలంలోని అల్లీపూర్ గ్రామంలో రాయికల్ మండల స్థాయి గ్రామీణ సి.ఏం.కప్ క్రీడలను ఎంపీడీఓ చిరంజీవి ప్రారంభించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సి.ఎం.కప్ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి,మన మండలం, జిల్లా స్థాయిలో బహుమతులు సాధించి,రాష్ట్ర స్థాయిలో పాల్గొనాలని అన్నారు.అనంతరం ఎంపీవో సుష్మ మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసికోల్లసం, శారీరక దృఢత్వం పెంపొందిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి. రాఘవులు, గ్రామ సర్పంచ్ ఎంబరీ సుష్మ సెక్రటరీ శేఖర్,సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్,పిడి.లు కృష్ణప్రసాద్, రాజగోపాల్,సుజాత,ప్రతాప్, గంగాధర్, సుప్రియలు పాల్గొన్నారు.

## వనదేవతల చెంత ప్రణబ్ బాబు ప్రత్యేక పూజలు

**సూర్య, వీణవంక**



అర్ధ శతాబ్దానికి పైగా చరిత్ర కలిగి, 'మినీ మేడారంగా' పేరు గాంచిన వీణవంక మండల కేంద్రంలోని సమ్మక్క - సారలమ్మ జాతరను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణబ్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గిరిజన దేవతలకు మొక్కులు చెల్లించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ముఖ్యంగా రైతులు, యువత, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన ఈ సందర్భంగా ప్రార్థించారు. ఈ జాతర మన ప్రాంతీయ సంస్కృతికి, గిరిజన సంప్రదాయాలకు సజీవ సాక్ష్యమని, తరతరాలుగా భక్తుల నమ్మకానికి ఈ క్షేత్రం నిలయంగా మారిందని ప్రణబ్ బాబు పేర్కొన్నారు. రోజురోజుకీ భక్తుల రద్దీ పెరుగుతుండటం జాతర ప్రాధాన్యతను చాటుతోందని, భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు చేసిన ఏర్పాట్లు బాగున్నాయని ఆయన అభినందించారు. జాతర ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో వెల్లివిరుస్తోందని, భక్తులందరూ శాంతియుత వాతావరణంలో దర్శనాలు చేసుకోవాలని ఆయన కోరారు.

## మాజీ కౌన్సిలర్ కుటుంబాన్ని పరామర్శించిన బల్మూరి వెంకట్

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలో ఇటీవల మృతి చెందిన మాజీ కౌన్సిలర్ కొనగంటి సారంగం కుటుంబాన్ని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పరామర్శించారు వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు వారికి అండగా ఉంటానని తెలిపారు సారంగం పిల్లల భవిష్యత్తుకు వారి చదువుల కోసం సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు సారంగం భార్యకు ఉపాధి కల్పించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బల్మూరి వెంకట్ పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానసిక వేదనతో ఇంట్లో ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**సూర్య గంగాధర**

మానసిక వేదనతో ఇంట్లో ఉరివేసుకొని ఓ వ్యక్తి శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నట్లు గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. వివరాలలోకి వెళితే గంగాధర మండలం పోతుగంటిపల్లి గ్రామానికి చెందిన మృతుడు కదారి మల్ల రెడ్డి(85) ప్రస్తుతం అతని చిన్న కొడుకు ఇంటి ఆవరణలో ఒక రూములో ఉంటున్నారు.గత 2 సంవత్సరాల కిందట అతని భార్య అనారోగ్యంతో మరణించినదని, దానితో అతడు ఒక్కడే మానసికంగా వేదన పడుతూ ఒంటరితనంతో కుమిలిపోయేవాడు. తన రూములో దూలముకి ధోతితో ఉరి పెట్టుకొని మరణించి ఉన్నాట్లు తెలిపారు. ఒంటరితనం భరించలేకనే తన తండ్రి ఉరి పెట్టుకొని మరణించినాడని అతని కొడుకు శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల కేంద్రంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశం మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్త వార్డ్ మెంబర్ గోలి కిరణ్, గూడెపు ఓదెలు, మూడెడ్ల రమేష్, జక్కు కుమార స్వామి, రావుల రాజబాబు, కట్టల కుమారస్వామి, పెద్ది అభిలాష్, దార నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జెవిఆర్ ఓసీపీలో అధికారుల తీరుపై నల్లబ్యాడ్జీలతో నిరసన

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ కొత్తగూడెం జెవిఆర్ ఓసీపీలో ఆపరేటర్‌లపై అధికారుల దౌర్జన్యానికి నిరసనగా ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో టీబీజీకేఎస్ యూనియన్ నాయకులు, అఖిలపక్ష నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అధికారులు తమ పద్ధతిని మార్చుకోవాలని సూచించారు.

# వీణవంక మండలంలో ఆధ్యాత్మిక వెల్లువ

### - వైభవంగా సమ్మక్క-సారలమ్మ జాతర - సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంతో పాటు మండలం లోని పలు గ్రామాల్లో సమ్మక్క-సారలమ్మ జాతర అత్యంత వైభవంగా ప్రారంభమైంది. భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిలుగా పేరుగాంచిన వన దేవతల గద్దెలు భక్తుల రాకతో కిటకిటలాడుతు న్నాయి. గ్రామాల్లోని గద్దెలను రంగురంగుల పూలు, విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉదయం నుంచే భక్తులు పసుపు, కుంకుమలు, ఎత్తు బెల్లం (బంగారం) సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాల మధ్య డప్పు చప్పుళ్లతో గ్రామాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. తలనీలాలు సమర్పించి, గద్దెల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ భక్తులు తమ భక్తిని చాటుకుంటున్నారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ అధికారులు అన్ని రకాల సౌకర్యాలను కల్పిం చారు. శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. మండలంలోని ఆయా గ్రామా



ల్లో మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వనదేవ తలకు బోనాలు సమర్పించడంతో పండుగ వాతావరణం నెలకొంది.

**- వైభవంగా ఎదురుకోళ్లు...**

వనదేవతలు గద్దెపైకి వచ్చే క్రమంలో గ్రామ స్తులు, భక్తులు ఎదురేగి ఘనస్వాగతం పలికారు. మంగళవాయిద్యాలు, డప్పు చప్పుళ్ల మధ్య ఎదు రుకోళ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా శివసత్తుల పూనకాలు భక్తులను పరవశింపజేశాయి.

**- సమ్మక్క - సారలమ్మలను దర్శించుకున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవార్లను దర్శిం చుకున్నారు. వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ముఖ్యంగా రైతాంగం, యువత, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ జాతర కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాదని, మన ప్రాంతీయ సంస్కృతి, గిరిజన సంప్రదాయాలకు నిలువెత్తు సాక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఏటా ఈ జాతరకు భక్తుల తాకిడి పెరుగుతోందని, ఇది ఈ ప్రాంత ఆధ్యా త్మిక ప్రాధాన్యతను చాటిచెబుతోందని ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆయన కుటుంబ సభ్యులు, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. జాతర ప్రాంగణం భక్తుల రాకతో కిక్కిరిసిపోయింది.



# సమ్మక్క-సారలమ్మ దీవెనలతో ప్రజలకు సుఖసంతోషాలు

### - వి. ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**

వనదేవతలుగా పేరుగాంచిన సమ్మక్క-సారలమ్మ దీవెనలు ప్రజలకు అందజేయాలని, దీంతో వారు సుఖసంతోషాలతో ఉంటారని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శుక్రవారం హుజురా బాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద గల సమ్మక్క - సారలమ్మ జాతరను, జూపాక గ్రామంలోని సమ్మక్క జాతర లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు హుజురాబాద్ సమ్మక్క జాతర కమిటీ చైర్మన్ గంట కిరణ్ రెడ్డి, డైరెక్టర్లు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా



ఆయన సమ్మక్క - సారలమ్మలను దర్శించుకుని మొక్కులు అప్పచెప్పారు. అంతకు ముందు ఆయనను తులాభారం చేసి బంగారాన్ని అమ్మవారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రెండేళ్లకోసారి జరిగే సమ్మక్క - సారలమ్మ జాతర లో కొలువయ్యే వనదేవతలు భక్తుల కోరికలు తీరుస్తారని అన్నారు. వన దేవతలుగా భావించే సమ్మక్క - సారలమ్మలో మహిళల్లో ధైర్యానికి ప్రతీకలుగా నిలిచారని అన్నారు. సమ్మక్క - సారలమ్మలు ఈ ప్రాంత ప్రజల కోరికలు తీరుస్తూ సుఖ సంతోషా లుగా ఉండాలని కోరుకున్నానని అన్నారు. ప్రభుత్వం తరఫున జాతరలో అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో జూపాక జాతర కమిటీ చైర్మన్ సాయి కుమార్, డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వన దేవతలకు మొక్కులు చెల్లించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**సూర్య, శంకరపట్నం**

మానకొండూరు నియోజకవర్గ పరిధిలో కొనసా గుతున్న సమ్మక్క - సారలమ్మ జాతరలో మాన కొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ శుక్రవారం పాల్గొని వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలోని శ్రీ సమ్మక్క - సారలమ్మ గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతర కమిటీ చైర్మన్ గుర్రం స్వామి, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. అనంతరం జాతర



ఏర్పాట్లు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల పై నిర్వాహకులతో వివరాలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగాని బసవయ్య గౌడ్, హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మొలంగూరి సదానందం, పార్టీ నాయకులు దుర్గం తిరుపతి, గొట్టె మధు, గాజుల మహేష్, నాయిని రమేష్, జనగాం రాజయ్య, కీసర సంపత్, ఆడెపు అజయ్, ఇషామొద్దీన్, వెంగళ శ్రీనివాస్ తదితరులు ఎమ్మెల్యేకు తోడుగా ఉన్నారు. జాతరలో భక్తుల రద్దీ కొనసాగుతుండగా, శాంతియుతంగా నిర్వహణకు సహకరించాలని నేతలు కోరారు.

## హుజురాబాద్‌లో 304 నామినేషన్లు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మునిసిపాలిటీకి జరుగుతున్న రెండవ సాధారణ ఎన్నికల్లో పోటీ చేసేందుకు మొత్తం 304 నామినేషన్లు దాఖలైనట్లు హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ అన్నారు.



నామినేషన్ల మొదటి రోజున 15 నామినేషన్లు, రెండవ రోజున 78 నామి నేషన్లు, చివరి రోజున 211 నామినేషన్లు దాఖల య్యాయని ఆయన తెలి పారు. మొత్తం 189 మంది నామినేషన్లు వేశారని అందులో బిజెపి 79 మంది, బిఎస్పీ నుండి నలుగురు, కాంగ్రెస్ 89, బిఆర్ఎస్ నుండి 77, స్వతంత్ర అభ్యర్థులు 39 మంది, ఇతర రాజకీయ పార్టీల నుండి 16 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని అన్నారు.

## రెండు లక్షల ఆర్థిక సహాయం ప్రకటించిన కేంద్ర మంత్రి బండి

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణంలోని 12వ వార్డు పరిధిలో బొడిగె వెంకన్నకు చెందిన ఇల్లు అగ్ని ప్రమాదంతో పూర్తిగా దగ్ధం అవడంతో స్థానిక నాయకుడు బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు



బత్తిని ప్రశాంత్, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌కి సమాచారం చేరవేశారు. బాధిత కుటుంబ సభ్యులతో బండి సంజయ్ ఫోన్‌లో మాట్లాడి 2లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రవణ్, చల్ల అనుష్, సంబోజి సాయి, తడూరి రామ కృష్ణ పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సమ్మక్క సారాలమ్మ జాతర

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య, గంగాధర**



సంస్కృతి సాంప్రదాయాలకు సమ్మక్క సారాలమ్మ జాతర ప్రతీకగా నిలుస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం మధురానగర్, బూరుగుపల్లిలో గ్రామా ల్లో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతరలో శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతర కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేకు సాదర స్వాగతం పలికారు. సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక పూజలు చేశారు. మండల ప్రజలు జాతరను ప్రశాంతంగా జరుపుకోవాలని పిలుపు నిచ్చారు.మధురానగర్, బూరుగు పల్లిలో సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధికి సాకారం అందజేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేముల భాస్కర్, ఉప సర్పంచ్ తూం రాజు, అంజి, సాగి అజయ్ రావు పాల్గొన్నారు.



## వనదేవతలకు భక్తుల నీరాజనం

**సూర్య, జమ్మికుంట**

జమ్మికుంట పట్టణ పరిధి లోని కేశవాపూర్ గ్రామం లో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు జమ్మికుంట పట్టణంతోపాటు పరిసర గ్రామాల ప్రజలు తరలివచ్చి అమ్మవారికి మొక్కు లు చెల్లించుకున్నారు జమ్మికుంట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు తాగునీరు విద్యుత్ ప్రాథమిక వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు జాతరకు జమ్మికుంటపురంకులతోపాటు మాజీ ప్రజాప్రతి నిధులు హాజరయ్యారు హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు జాతరకు హాజరై అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు సిఐ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు జాతర కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించారు.



## చొప్పదండి మర్లవాడలో దొంగతనం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణంలోని మర్లవాడకి చెందిన అమరగొండ బీరయ్య కుటుం బంతో కలిసి గురువారం రాత్రి పట్టణంలో జరుగుతున్న సమ్మక్క సారక్క జాతరకు వెళ్లి రాత్రి అక్కడే ఉన్నారు. శుక్రవారం తెల్లవారుజామున ఇంటి కి తిరిగి వచ్చి చూడగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అతని ఇంటి తలు పులు పగులగొట్టి బీరువాలో 28 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు 150 గ్రాముల వెండి పట్టా గొలుసులు దొంగిలించుకొని వెళ్లారు. బీరయ్య పిర్యాదు మేరకు కేస్ నమోదు చేసుకొని,క్లూస్ టీంతో వేలిముద్రలు సేకరిం చామని, అలాగే నిందితులను పట్టుకోడానికి ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి గాలిస్తున్నమని ఎస్సై తెలిపారు.

## కౌశిక్ రెడ్డిపై జమ్మికుంట పోలీస్ స్టేషన్లో పిర్యాదు

**సూర్య, జమ్మికుంట**

హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి వీణవంక మండలంలో గల సమ్మక్క - సారలమ్మ జాతరకు దర్శనార్థం



జరిగిన గొడవలో కరింనగర్ సీపీ గౌస్ ఆలంని ఉద్దేశిస్తూ మతాన్ని కించ పరిచే విధంగా వ్యాఖ్యలు చేసిందని ఆరోపిస్తూ కాంగ్రెస్ నాయకుడు మహ్మ ద్ సజ్జు పోలీస్‌లకు పిర్యాదు చేసారు హిందువులను రెచ్చగొట్టే వాక్యాలు చేస్తూ హిందూ ముస్లింల మధ్య ఘర్షణలు జరిగే విధంగా మత విద్వేషాలు ప్రోత్సహిస్తూ రెచ్చగొడుతున్నాడని పిర్యాదు చేసారు సజ్జద్ మొహమ్మద్, సమీర్, మొహమ్మద్ ఖాలీల్, యాకుబ్, సలీమ్, సమీర్ బాబా, అయన్ ఖాన్, సుఫ్యన్, తబ్రేజ్, అస్లాం, ఫరూక్, రవూఫ్, ఇమ్రాన్ ఖాన్, జమాల్, సాధిక్, జకీర్ తదితరులు కలిసి ఫిర్యాదు చేశారు.

## చొప్పదండి 12వ వార్డులో అగ్నిప్రమాదం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణంలోని 12 వ వార్డు కి చెందిన బొడిగె వెంకన్న కుటుంబం తో కలిసి పట్టణంలో జరుగుతున్న సమ్మక్క సారక్క జాతరకు వెళ్లగా మధ్యాహ్నం 12 గంటల సమయంలో



తాళం వేసిఉన్న ఇంటి లోపల మంటలు అంటుకొని ఇల్లంతా వ్యాపించగా చుట్టుపక్కల వారు వచ్చి అతనికి తెలియచేసి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. ఇట్టి విషయం స్థానిక పోలీసుల కు తెలువగా,, కరీంనగర్ నుండి అగ్నిమాపక వాహనం పిలిపించి మంటలు పూర్తిగా ఆర్పించారు.బాధితుడు వెంకన్న పిర్యాదు మేరకు కేస్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## శ్రీ లక్ష్మి నరసింహాస్వామి బ్రహ్మోత్సవాల్లో

# అధిక వసూళ్లు చేస్తున్న వ్యాపారులు

**- కోరమీసాల కొనుగోలు వద్ద 200 నుంచి 400 వరకు వసూళ్లు**

**- పట్టించుకోని సంబంధిత అధికారులు. అధిక వసూళ్లతో ఇబ్బంది పడుతున్న భక్తులు..**

**సూర్య కొడిమ్యాల**

ఈనెల 28 నుంచి మండలం లోని నల్లగొండ గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహాస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన ఉత్సవాలు ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి భక్తుల నుంచి లడ్డు, పులిహోర కొరమీసాల పేరిట జరుగుతున్న అధిక వసూళ్ల తీవ్ర విమర్శలకు దారి తీస్తున్నాయి. ఆలయ పరిసరాల్లో అధిక ధరలకు కొరమీసాలు విక్రయిస్తూ, నిర్ణీత ధరలకు మించి రెండు నుంచి మూడు రెట్లు అధికంగా వసూలు చేస్తున్నా దేవాదాయ శాఖ అధికారుల నుంచి తగిన పర్యవేక్షణ కనిపించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రతి ఏటా బ్రహ్మోత్సవాల సమయంలో ధరల నియంత్రణ, పారదర్శకత



ఉండాల్సినప్పటికీ, ఈసారి మాత్రం భక్తుల విశ్వాసాన్ని ఆసరాగా చేసుకుని కొందరు వ్యక్తులు స్వేచ్ఛగా దోపిడీకి పాల్పడుతున్నారని భక్తులు మండిపడుతున్నారు. ఫిర్యాదులు వచ్చినా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. "స్వామివారి సేవ కోసం వచ్చిన భక్తులను రక్షించాల్సిన బాధ్యత దేవాదాయ శాఖదే. కానీ అధికారులు కళ్లుమూసుకున్నట్లుగా వ్యవహరిస్తున్నారు" అని పలువురు భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఆలయానికి వచ్చే వేలాది మంది భక్తులపై ఈ ఆర్థిక భారం పడుతున్నా, ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు ఎందుకు లేవన్నది ప్రధాన ప్రశ్నగా మారింది. ఈ వ్యవహారంపై వెంటనే ఉన్నతస్థాయి విచారణ జరిపి, అధిక ధరలతో వసూళ్లకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక నియంత్రణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని భక్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**- జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా నోడల్ అధికారులకు ప్రత్యేక అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు పేర్కొన్నారు. శు క్రవారం రోజున కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ డి. శ్రీనివాస్ లతో పాల్గొని రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై జిల్లా నోడల్ అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు మరియు మున్సిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ఎన్నికలు




నిర్వహించుటకు నోడల్ అధికారుల, స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్ లు ఇతర ఎన్నికలకు కేటాయించిన అధికారులందరు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో కలిసి పని చేసి మన జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛాయుత మరియు పారదర్శకంగా జరిగే విధంగా అందరు కలిసి పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహిం చాలంటే నోడల్ అధికారుల, స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్ లు మరియు ఇతర ఎన్నికలకు కేటాయించిన అధికారులందరు నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు చాలా ముఖ్యమైన అంశమని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులు అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిశీలన, పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాల వంటివి అన్నికూడా సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి అధికారులతో సమన్వయం చేసుకొని అన్ని పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, జిల్లా నోడల్ అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల కోసం ఐక్య ఉద్యమానికి శ్రీకారం చుట్టిన.. పిఆర్టియుటిఎస్ ..

**- ఆలూరి ఆనందరావు పదవీ విరమణ ..**

**సూర్య బోయినపల్లి..**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం వరదవెల్లి ఉన్నత పాఠశాల లో పిఆర్టియుటిఎస్ అసోసియేట్ అధ్యక్షుడు ఆలూరి ఆనందరావు పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ మాట్లాడు తూ రానున్న రోజులలో ఉపాధ్యాయుల సమస్యల పట్ల 35 ఉపాధ్యాయ సంఘాలను పిఆర్టియు సంఘ ఐక్యమత్యం చేసి ఉద్యమాలకు సిద్ధం అవుతున్నామని ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది. పదవీ విరమణ పొందిన ఉపాధ్యా యుల పెండింగ్ బకాయిలు ఈ రెండున్నర సంవత్సరాలలో ప్రభుత్వం చెల్లించకపోవడం చాలా దురదృష్టకరమైన విషయమనీ ఈ సంద ర్భంగా తెలియజేశారు. 2023 జూలై నుండి అమలు కావలసిన పిఆర్సి అమలులో ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదనీ, దీనిపై ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర నిరాశ నిస్పృహల్లో ఉన్నారని అన్నారు. పాఠశాల ఇన్చార్జి



ప్రధానోపాధ్యాయులు సయ్యద్ మహమ్మద్, గ్రామ సర్పంచి చల్లా శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ మందాల వరుణ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ వల్లంపట్ల వజ్రమ్మ పిఆర్టియూటిఎస్ రాజన్నసిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గన్నమనేని శ్రీనివాస్ రావు , ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్, గౌరవ అధ్యక్షులు నీలి శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఐలేని కరుణాకర్ రెడ్డి మర్రి జయపాల్ రెడ్డి జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు, రాష్ట్ర బాధ్యులు ముస్కు తిరుపతిరెడ్డి, రాష్ట్ర అసోసి యేట్ అధ్యక్షులు చిప్ప యాదగిరి మానవాడ శంకర్, చిట్నేని శ్రీకాంత్ రావు, యాద ప్రసాద్, దుబ్బాక ప్రభాకర్, దరిపల్లి గంగాధర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పులి రాజ గౌడ్, ఆడెపు గోవర్ధన్, కోటగిరి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి బూరుగు శ్రీనివాస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మాడిశెట్టి మహేష్, జక్కని నవీన్, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం దేవదాస్, నల్ల పరుశరాం , జిల్లా కార్యదర్శి తేల్లా పూర్ణ చందర్ బోయిన్పల్లి మండల అధ్యక్షులు ఏరువా రఘునాథ్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, చందుర్తి మండల అధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్ చారి, వేముల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లావు కిరణ్ కుమార్, రమేష్, గడప మధుకర్, కోన రావుపేట మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు వెంగలి మహేష్, వనపర్తి వెంకటేష్, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు ఐరెడ్డి ప్రదీప్ రెడ్డి, రుద్రంగి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెరుమండ్ల హనుమాన్లు, కాట్నపల్లి రమణారెడ్డి, ముస్తాబాద్ మండల అధ్యక్షులు గుమ్మడి బాలకిషన్ లు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి నెలలో 50 ఎకరాల ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ పూర్తి కావాలి....

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ట్రాక్టర్ పై ప్రయాణిస్తూ... క్షేత్రస్థాయిలో పంట పోలాల పరిశీలన**

**సూర్య - పెద్దపల్లి రూరల్**

ఫిబ్రవరి నెలలో 50 ఎకరాల ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలం రంగాపూర్, సబ్బితం వద్ద గట్టు సింగారం గ్రామాలలో రవీందర్ రెడ్డి అనే రైతు నూతనంగా సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ పంట పొలాలను ట్రాక్టర్ పై ప్రయాణిస్తూ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రైతులందరూ కలిసి 100 ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు వచ్చారని తెలిపారు. ఆయిల్ ఫామ్ పంట ప్రోత్సహిం చేందుకు ఇక్కడ గుట్ట పై విద్యుత్ సరఫరా నిమిత్తం 9 లక్షల రూపాయలు కలెక్టరేట్ నుంచి కేటాయించి పనులు పూర్తి చేసామని కలెక్టర్ పేర్కొన్నారు. ఫిబ్రవరి నెలలో 50 ఎకరాలలో ఆయిల్ మొక్కల నాటే పనులు పూర్తి కావాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మేడిపల్లి ఎస్సై

**సూర్య మేడిపల్లి**

- మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో శుక్రవారం రోజు సూర్య దినపత్రిక క్యాలెండర్ ను ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ అక్షరాన్ని ఆయుధంగా మలిచి సమాజంలో జరుగుతున్న కుళ్ళును నిరంతరం బయటకు తీస్తూ సమాజ శ్రేయస్సుకు కృషి చేస్తున్న పత్రిక సూర్య దినపత్రిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకరయ్య, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఎదులాపురం దయాకర్, వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, గౌరవ అధ్యక్షులు చింత కింది లక్ష్మీపతి, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్, కార్యవర్గ సభ్యులు వజ్ర లింగం, జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు.

## పాఠశాల గ్రంథాలయ పుస్తకాల కొనుగోలుకు విరాళం

**సూర్య - కథలాపూర్**

మండలంలోని బొమ్మెన గ్రామంలోని ప్రాథమిక పాఠశాల గ్రంథాలయ పుస్తకాల కొనుగోలుకు అదే గ్రామానికి చెందిన పోడేటి అర్జున్ - వనజ దంపతులు శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు అంబటి రవికి విరాళం అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ తమ కుమారుడు ఇదే పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న అఖిర నందన్ పుట్టిన రోజును పురస్కరించుకొని పాఠశాల గ్రంథాలయానికి రూ 1,116 లు విరాళం ఇస్తు పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించినట్టు తెలిపారు.ఇటీవలే గ్రామ సర్పంచ్ చిందశీ సుధాకర్ కేకు వద్దు - పుస్తకం ముద్దు అనే నినాదంతో అర్జున్ దంపతులు ముందుకు వచ్చినట్టు తెలిపారు. వారిని అభినందిస్తు ఇదే స్ఫూర్తి తో గ్రామస్తులు ముందుకు రావాలని ఆకాశీ క్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు సాయిరెడ్డి, శివకుమార్,ప్రశాంత్, శిరీష, శ్రావణి, రాజేశ్వరి, సౌమిక, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

## - లలితమాత ఆలయ ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప

**సూర్య జగిత్యాల అర్బన్**

ప్రతి ఒక్కరు దేవాలయాలను సందర్శించి, భక్తిభావాన్నీ పెంపోందించుకుంటే మానసిక ప్రశాంతత లభిస్తుందని లలితమాత ఆలయ ఫౌండరి చైర్మన్ చెల్లం స్వరూప అన్నారు. పొలాస లలితామాత ఆలయం,జగిత్యాల పట్టణ సమీపంలోని శ్రీ సూర్య ధన్వంతరి ఆలయాల్లో శుక్రవారం సుహాసినీలు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని, మాతలు అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం గావించారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వారా ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ



వారి శేష వస్త్రం అందించి ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు. జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో ఫౌండరి ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో మహిళలు లలితా సహస్రణామ పారాయణం చేసి, శ్రీ చక్రాలకు కుంకుమ పూజలు చేయగా చెల్లం స్వరూప మరకత శ్రీ చక్రానికి భక్తి శ్రద్ధాలతో కుంకుమ పూజ చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. పొలాసలోని సహస్ర లింగాల దేవాలయ 11 వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం తో కార్యక్రమాలు ముగుస్తాయని శుక్రవారం ఉత్సవ మూర్తులకు పంచామృతాభిషేకంలో పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారని ఆలయ నిర్వాహకులు నలమాస గంగాధర్ తెలిపారు. అనంతరం అర్చకులు హారతి, తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమములో పొలాస ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ చెల్లం సత్తయ్య, చెట్ల జానకి,వొద్ది శ్రీనివాస్, వడ్లగట్ల రాజన్న ఉటూరి కళ్యాణి, హరిత, ఉటూరి అర్చన,వనజ, మహేందర్, అర్చకులు అజయ్, లత, శ్వేత,ఉషారాణి, రమ్య, స్మిత రాణి, భీమేశ్వరి, యశోద, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

### నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య మేడిపల్లి**



మండలంలోని పలు గ్రామాల్లోని మహిళా స్వశక్తి సంఘ భవనాలు నిర్మాణాలకు ఒక కోటి 30 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం రోజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేడిపల్లి మండల ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి మాట్లాడుతూ అన్న అని అడగగానే నేనున్నా అంటూ మండలంలోని ప్రజల అవసరాలను తెలుసుకొనే గొప్ప వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి మన ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్ అని అన్నారు. అన్ని రంగాలలో మేడిపల్లి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచే క్రమంలో మండలంలోని స్వశక్తి సంఘ భవన నిర్మాణాలకు ఒక కోటి 30 లక్షల నిధులు మంజూరు చేసి మహిళా తల్లులను కోటీశ్వరులను చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పానికి అనుగుణంగా మండలాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. మండలంలోని వల్లంపల్లి, కల్వకోట, కొండాపూర్, విలాయతాబాద్, పోరుమల్ల, దమ్మన్నపేట్, కట్లకుంట, మాచాపూర్, గుండ్లపల్లి, గ్రామాల మహిళా స్వశక్తి సంఘ భవన నిర్మాణాలకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లాజర్, సర్పంచులు గుగ్గిళ్ళ రమేష్, వేముల లింబాద్రి, నట్ట భూమేష్, రోజా నాగరాజు, సంజన శ్రీనివాస్, మాజీ సర్పంచులు బొంగోని రాజా గౌడ్, వెల్మల సమత నవీన్ రెడ్డి, సీనియర్ నాయకులు దాసరి శంకర్, ఉరుమడ్ల నరసయ్య, మార్గం నర్సారెడ్డి, మరి పెల్లి స్వామి గౌడ్, దప్పు ప్రేమ్ సాగర్, జంగిలి నరేష్, అంకం ప్రభాకర్, దేశెట్టి గంగాధర్ లు పాల్గొన్నారు.

### ఖమ్మంపల్లి వనదేవతల చెంత కాంగ్రెస్ నాయకులు

#### - వైభవంగా మొక్కుల చెల్లింపు

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ పరిధిలో కొలువుదీరిన శ్రీ సమ్మక్క-సారలమ్మ అమ్మవార్లను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం - ప్రేమలత దంపతులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో భాగంగా దేవస్థానానికి చేరుకున్న నాయకులకు ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. సదానందం దంపతులతో పాటు ఏఎంసీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు వాజిద్ పాషా, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమార స్వామి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ అమ్మ వార్లకు బంగారం సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పర్శ ఓదెలు, యువ జన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు, వార్డు మెంబర్లు దొమ్మటి రాజేందర్, అల్లం శేఖర్, పర్శ సౌందర్య - రమేష్, ఏఎంసీ డైరెక్టర్ జాగరి సమ్మయ్య, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాస్, మాట్ల రవీందర్, తన్నీరు రాజేశం, పర్శ సాయిలుతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, యువజన కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### జాతీయభాష హిందీతో జాతీయత నిర్మాణం.

**సూర్య,రాయికల్**



జాతీయభాష హిందీ ద్వారా విద్యార్థులలో జాతీయభావాలు పెంపొందుతాయని,దేశభక్తి కలిగిన ఉత్తమ పౌరులుగా వారు ఎదుగుతారని తాట్లావాయి కాంప్లెక్స్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్ అన్నారు.జడ్పీహెచ్ఎస్ తాట్లావాయి పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన హిందీ ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. హిందీ భాష దేశవ్యాప్త ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, భిన్న భాషలు, సంస్కృతులు కలిగిన భారతదేశాన్ని ఒక్కటిగా కట్టిపడేసే శక్తి హిందీకి ఉందని పేర్కొన్నారు.ఆరవ, ఏడవ తరగతి విద్యార్థులకు హిందీ వర్ణమాల, గుణితాలు పటిష్టంగా నేర్పి,వారు ఎనిమిదో, తొమ్మిదో, పదవ తరగతులకు వచ్చేసరికి హిందీని స్పష్టంగా చదివే స్థాయికి తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఇది విద్యార్థుల భాషా నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా జాతీయ చైతన్యాన్ని బలపరుస్తుందని తెలిపారు.జాతీయభాష అభివృద్ధి బాధ్యత ప్రతి హిందీ ఉపాధ్యాయుడిపైనే ఉందని, అందరూ సమిష్టిగా కృషి చేసి హిందీ భాష ఔన్నత్యాన్ని విద్యార్థులకు చేరువ చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పలువురు హిందీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, రీసోర్స్ పర్సన్స్ వసంతరావు,సయ్యద్ పాషా, సి.ఆర్.పి నూతికట్ల సత్యనారాయణ,రాపర్తి నర్సయ్య,మ్యాకల శంకరయ్య,మోర నరహరి, జంగిలి రాజేశం,నారాయణ,కూరగాయల సురేష్,గంగాధర్, రమేష్,మల్లేశం,యశోద,సదా లక్ష్మీ,ధనలక్ష్మి,స్వప్న, పద్మజా,సుజాత తదితరులు పాల్గొన్నారు.

### మేడారం జాతరలో శానిటేషన్ పనుల పర్యవేక్షణలో పెద్దపల్లి డీపీఓ వీరబుచ్చయ్య

**సూర్య సెంటినరీ కాలనీ**



తెలంగాణ ప్రాంతంకు తలమానికమైన సమ్మక్క- సారక్క మేడారం జాతరలో పారిశుద్ధ్య పర్యవేక్షణ పనులలో పెద్దపెల్లి జిల్లా పంచాయతీ అధికారి బుచ్చయ్య బిజీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ఆదేశాలతో ఈ నెల 26 వ తేదీ నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు ఆయనకు పారిశుద్ధ్య పనుల నిర్వహణకు బాధ్యతలు అప్పగించారు. జిల్లా పంచాయతీ అధికారి టీమ్ లో మంథని డి.ఎల్.పి. ఓ మారుపల్లి కొమురయ్య, ఎం.పి.ఓ లు సుదర్శన్,షబ్బీర్, ఆరిఫ్, రమేష్, పవన్, శేష సూరి, శరత్ తదితరులు ఉన్నారు. వీరంతా కలిసి మేడారం లో పలు ప్రాంతాలను తిరుగుతూ పారిశుద్ధ్య సిబ్బందికి సూచనలు చేస్తూ,ఎప్పటికప్పుడు కింద పడ్డ చెత్తను తొలగింప చేశారు. పలు ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లించారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణలో పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి బృందాను స్థానిక కలెక్టర్,ఇతర ఉన్నతాధికారులు అభినందించారు.

### వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవంలో జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం గుమ్లాపూర్ గ్రామంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామివారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి స్థానిక సర్పంచ్ రౌట్ల ప్రవంతి, ఉప సర్పంచ్ సురనేని అరుణ్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయిన్పల్లి సత్యనారాయణ రావు, శ్రీ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్ క్రీడా పోటీలు

#### - ఎంపిడిఓ వెంకటప్రసాద్

**సూర్య వెల్గటూర్**



గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తుందని ఎంపిడిఓ వెంకటప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం వెల్గటూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ క్రీడ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడారు. పిల్లల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడం తద్వారా ఆరోగ్య తెలంగాణను ఏర్పాటు, క్రీడా నైపుణ్యాలు గల క్రీడాకారులను వెలికి తీయడానికి ఈ పోటీలు తోడ్పడతాయని అన్నారు. మండల స్థాయిలో జరిగే సీఎం కప్ క్రీడా పోటీలకు వాలీబాల్, అథ్లెటిక్స్, కబడ్డీ ఖో-ఖో, యోగా, చెస్, ఫుట్ బాల్, కరాటే పోటీలను నిర్వహించారు. వివిధ క్రీడాంశాల్లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన క్రీడాకారులను అసెంబ్లీ స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకట ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు నందయ్య, పీడీలు రాజకుమార్, మహేష్, శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయులు కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### స్టేట్ బార్ కౌన్సిల్ ఎన్నికలు.. ఓటు వినియోగించుకున్న న్యాయవాదులు.

**సూర్య జగిత్యాల**

రాష్ట్ర బార్ కౌన్సిల్ నూతన కార్యవర్గ ఏర్పాటుకు శుక్రవారం ఎన్నికలు జరిగాయి. దాంట్లో భాగంగా జగిత్యాల కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో జగిత్యాల న్యాయవాదులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగింది. రాష్ట్ర బార్ కౌన్సిల్ కు సంబంధించి 23 మంది సభ్యుల ఎంపికకు ఎన్నికలు నిర్వహించగా 184 మంది న్యాయవాదులు పోటీలో ఉన్నారు. తమ అభిమాన అభ్యర్థి గెలుపు కోసం పలువురు న్యాయవాదులు విస్తృతంగా ప్రచారం నిర్వహించి ఓటింగ్ తమ అభ్యర్థికి అనుకూలంగా జరిగేలా పనిచేశారు. మొత్తం 265 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ ఎన్నికల అబ్జర్వర్ గా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఆర్. లావణ్య వ్యవహరించగా, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ బోగ ఓం ప్రకాష్, జగిత్యాల బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అందె మారుతి, న్యాయవాదులు తుమ్మనపల్లి రమేష్, బెజ్జారపు ప్రవీణ్ లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు.



# నేటి నుంచి 2వ తేదీ వరకు మండల సీఎం కప్ క్రీడలు

## - ఎంపీడీఓ బద్రి శైలజరాణి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండల స్థాయి సీఎం కప్ క్రీడల పోటీలు నేటి నుంచి ఫిబ్రవరి రెండో తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు మండల ఎంపీడీవో బద్రి శైలజ రాణి తెలిపారు. సెంటినరీ కాలనీలోని జే.ఎన్.టీ.యూ కళాశాల నందు మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. మండల లెవల్ లో ఈ గేమ్స్ క్రింది విధంగా ఆడిస్తారు. కబడ్డీ సీనియర్ పురుషులు 85 కేజీల లోపు, స్త్రీలు 75 కేజీల లోపు, ఖో-ఖో లో జూనియర్ విభాగం 01.01.2008 తర్వాత జన్మించిన వారికి, వాలీబాల్ లో జూనియర్ బాల,బాలికలు 1.1.2008 తర్వాత జన్మించిన వారై ఉండాలి, అథ్లెటిక్స్ లో అండర్-14 /సబ్ జూనియర్ బాలబాలికలకు, ట్రయథ్లాన్, కిడ్స్ జావలిన్ లో 3.1.2011 నుండి 2.1.2013 మధ్య జన్మించిన వారై ఉండాలి, అండర్ 16 బాలబాలికలకు 60 మీటర్లు, 600 మీటర్లు, లాంగ్ జంప్, షాట్ పుట్, జావలిన్ త్రో,,80 మీటర్స్ హర్డిల్స్ లు పోటీలు, అండర్-18 బాలబాలికలకు 100 మీటర్స్, 400 మీటర్స్, లాంగ్ జంప్, షాట్ పుట్,110 మీటర్ హార్డిల్స్, 1 కి. మీ, జావలిన్ త్రో, 100ఠ4రిలే రేస్, అండర్- 20 బాల బాలికలలో 100 మీటర్స్, 200 మీటర్స్, 400 మీటర్స్, 800 మీటర్స్,1500 మీటర్స్,,3000 మీటర్స్,షాట్ పుట్, లాంగ్ జంప్ జావలిన్ త్రో, డిస్కస్ త్రో,



110 మీటర్స్ హర్డిల్స్, 400ఠ4 రిలే రేస్ లో, సీనియర్ పురుషులు, మహిళలకు 100 మీటర్స్,400 మీటర్స్ లాంగ్ జంప్,షార్ట్ పుట్ లలో పోటీలు ఉంటాయి.

# లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ చే ఆర్టీసీ డ్రైవర్లు,కండక్టర్లకు భోజన పంపిణీ

## - అధ్యక్షుడు సాన ఉదారత

**సూర్య, సెంటినరీ కాలనీ**



లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ ఆధ్వర్యంలో గోదావరిఖని బస్ స్టాండ్లో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు ఉచితంగా భోజన పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సమ్మక్క-సారలమ్మ జాతర విధుల్లో నిమగ్నమైన ఆర్టీసీ సిబ్బందిని దృష్టిలో ఉంచుకుని ఈ సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షులు లయన్ సానా రామకృష్ణ రెడ్డి, ఎం.జె.ఎఫ్, ఉదారంగా స్పాన్సర్గా నిలిచారు. భారీ ప్రజా కార్యక్రమాల సమయంలో నిరంతరం సేవలందిస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్ లు కృషిని గౌరవిస్తూ తన మద్దతు, కృతజ్ఞతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, మీల్స్ అండ్ వీల్స్ ఇంచార్జ్ లయన్ బంక రామస్వామి ఈ సేవా కార్యక్రమం ద్వారా 350 మందికి పైగా ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు లబ్ది పొందారు. ఈ సమయోచితమైన, ఆలోచనాత్మకమైన సేవకు గాను ఆర్టీసీ డిపో మేనేజ్మెంట్ వారు లయన్ సానా రామకృష్ణ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు.

# కుష్టు వ్యాధి లక్షణాలు ఉంటే ఆస్పత్రిలో సంప్రదించాలి.

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామంలో ఎవరికైనా కుష్టు వ్యాధి లక్షణాలు ఉంటే డాక్టర్లను సంప్రదించాలని కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. కమాన్ పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కుష్టు వ్యాధి రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ తో పాటు ఉప సర్పంచ్ రఫీక్ సోహెల్ వార్డు సభ్యులు సి హెచ్ ఓ శ్రీనివాస్ రెడ్డి ఏఎన్ఎం బాలభారతి చేశారు. అలాగే పెంచికలపేటలో జరిగిన కార్యక్రమంలో మన కుటుంబంలో లేదా పొరుగు వారిలో లేదా ఈ సమాజంలో ఎవరికైనా చర్మంపై స్పర్శ కోల్పోయిన మచ్చలు ఉండి వాటికి తాకినప్పుడు లేదా దాని మీద నొప్పి కలిగినప్పుడు తెలియకపోతే వారిని సమీప ఆసుపత్రికి వెళ్లి డాక్టర్ ని సంప్రదించి వ్యాధి నిర్ధారణ చేసుకొని తగిన చికిత్స తీసుకొమ్మని సలహా ఇవ్వాలని ఏఎన్ఎం మేటిల్ల స్థానికులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంచికల్ పేట్ పంచాయతీ కార్యదర్శి ప్రవలిక, నాగారం కార్యదర్శి రామ్మోహన్ నాయకులు పల్లె నారాయణ, కొండ వెంకటేష్, పొలవేన రాజు, సుధాకర్ గౌడ్ మరియు ఆశావర్కర్లు సుమలత, కల్యాణి కరొబార్ శంకర్ పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరుగకుండా రక్షణ చర్యలపై దృష్టి సారించాలి

## - టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రమాదాలు జరుగకుండా రక్షణ చర్యలపై దృష్టి సారించాలని ఆర్జీ-3 టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య అన్నారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లో జరిగిన ప్రమాదంలో గాయపడిన అప్రెంటిస్ షిప్ ఫిట్టర్ అభిలాష్ ని ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య గోదావరిఖని ఏరియా హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. బాధితుడికి అందుతున్న వైద్య సౌకర్యాలు తెలుసుకొని బాధితుడు త్వరగా కోలుకునే విధంగా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. పని స్థలాల్లో మెరుగైన రక్షణ చర్యలకై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పరామర్శించిన వారిలో ఓసీపీ-1 ఫిట్ సెక్రటరీ గిటుకు శ్రీనివాస్, బేస్ వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీ భోగం పూర్ణాకర్, అసిస్టెంట్ సెక్రటరీ కొండ్ర మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# సీపీ గౌస్ ఆలం పై కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు దురదృష్టకరం

## - మైనారిటీ నేత ఫయాజ్

**సూర్య, సెంటినరీ కాలనీ ం**

హుజురా బాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ని ఉద్దేశించి చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలను మైనారిటీ నేత ఫయాజ్ తీవ్రంగా ఖండించారు. విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించే అధికారులను రాజకీయాల్లోకి లాగడం,వారిని వ్యక్తిగతంగా దూషించడం సరైన పద్ధతి కాదని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ...గౌస్ ఆలం ఒక సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్నారన్నారు. అటువంటి అధికారిపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మైనారిటీ వర్గాల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. చట్టాన్ని గౌరవించాల్సిన ఎమ్మెల్యేలే పోలీసులను బెదిరించడం, వారిని కించపరచటం ప్రజాస్వామ్యానికి చేటు కలిగిస్తుందన్నారు.అధికారులు ఏ పార్టీకో, ఏ వ్యక్తికో కొమ్ముకాయరని, వారు కేవలం రాజ్యాంగానికి లోబడి పనిచేస్తారన్నారు. కౌశిక్ రెడ్డి ఇప్పటికైనా తన భాషను మార్చుకోవాలన్నారు. ఒక అధికారి పట్ల అంత అసభ్యకరంగా వ్యాఖ్యానించినందుకు ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని, రాజకీయ ప్రయోజనాల కోసం అధికారుల ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తే మైనారిటీ వర్గాల తరపున పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని ఫయాజ్ హెచ్చరించారు.

# మిషన్ భగీరథ పనులను ప్రారంభించిన సర్పంచ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా నీటి సమస్యతో బాధపడుతున్న ప్రజల దాహార్తి తీర్చడం కోసం సర్పంచ్ రేండ్ల శారద కుమార్ స్వామి అధికారులతో సంప్రదించి మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల ఎనిమిదో వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా ద్యావర శ్రీనివాస్ నామినేషన్.

**సూర్య, జగిత్యాల**



జగిత్యాల మున్సిపల్ ఎన్నికలలో భాగంగా పట్టణంలోని ఎనిమిదో వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ద్యావర శ్రీనివాస్ శుక్రవారం నామినేషన్ వేశారు. శ్రీనివాస్ గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా పార్టీ క్రియాశీల కార్యకర్తగా చేసిన పనికి గుర్తింపుగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి అండదండలతో పోటీకి సిద్ధమయ్యాడు. అనేక సంవత్సరాలుగా వివిధ యూనియన్లు, ప్రజా సంఘాల నాయకునిగా ఉన్న శ్రీనివాస్ కరోనా, ఇతర అత్యవసర సమయంలో తాను చేసిన సేవా కార్యక్రమాలు, వార్డులో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి చేస్తున్న పలు సేవా కార్యక్రమాలు తనను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

# దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయండి.

## - సమ్మె నోటీసు అందచేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె విజయవంతం కై నాలుగు లేబర్ కోడలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్ టీయూ) ఆధ్వర్యంలో డిజిఎం అరవింద్ కి సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడలను ఏప్రిల్ నుంచి అమలు చేయబోతున్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎన్డీఏ హయంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలు మార్చవద్దని కేంద్ర కార్మిక సంఘాలు ఎంత హితవు పలికిన పెడదోవ పెట్టారన్నారు. బీహార్ ఎన్నికల తర్వాత మరింత వేగం పెంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గంలో ఎంత వ్యతిరేకత వచ్చినప్పటికీ, తమ విధానాలు అమలు చేయడం బిజెపి లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ సమ్మెను విఫలం చేసి ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రధానంగా సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులు ముందుండి పోరాడితే తప్ప ఈ సమ్మె విజయవంతం కాదని కార్మికులందరూ ఫిబ్రవరి-12న జరిగే సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# నాలుగు లేబర్ కోడులు రద్దుకై జరిగే ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె

## - ఐ.ఎఫ్.టీ.యూ వెంకన్న

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఫిబ్రవరి-12 దేశవ్యాప్త సమ్మె విజయవంతం కై నాలుగు లేబర్ కోడలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టీ. యూ) ఆధ్వర్యంలో ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్ కు సమ్మె నోటీసు శుక్రవారం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ సి సి డబ్ల్యూ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న (ఐ ఎఫ్ టీ యు) మాట్లాడుతూ ...కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడులను ఏప్రిల్ నుంచి అమలు చేయబోతున్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సంఘటిత, అసంఘటిత కార్మికులు వీధుల్లోకి వచ్చి బలమైన కార్మిక ఉద్యమాలు నిర్మించాలన్నారు. లేదంటే బిజెపి ప్రభుత్వం మరింత కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు. ఈ సమ్మెను విఫలం చేసే ప్రయత్నం చేస్తుందని చెప్పారు.పోరాడి సాధించిన 8 గంటలను 12 గంటలు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఫిబ్రవరి 12 సమ్మెకు రాష్ట్రంలో ప్రధానంగా సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులు ముందుండి పోరాడితే తప్ప ఈ సమ్మె విజయవంతం కాదని కార్మికులందరూ ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ సిసిడబ్ల్యుయు నాయకులు నరేష్, మోహన్, రవీందర్, శివ, రాజు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయంకు వినియోగదారులు సహకరించాలి

## - ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**



విద్యుత్ అంతరాయంకు వినియోగదారులు సహకరించాలని రామగిరి ఎన్పీడీసీఎల్ విద్యుత్ ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి కోరారు. రామగిరి మండలం రత్నాపూర్ సబ్ స్టేషన్ శనివారం ఉదయం 09:00 గంటల నుండి 11:00 గంటల వరకు సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ ఉందని, రత్నాపూర్ సబ్ స్టేషన్ పరిధిలో గల రత్నాపూర్, రాంనగర్, పన్నూరు, శివరాంనగర్,వకీల్పల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని తెలిపారు.

# ఇంతకీ "దేశరాజుపల్లి" లో "ఏంజరిగింది".?..

**- "పోలీస్ పహారా"లో మృతదేహం"అంత్యక్రియలు" - దేశరాజుపల్లిలో మూడు రోజులు "టెన్షన్ వాతావరణం"...**

**- గ్రామంలో ఏం జరుగుతుందోనని ప్రజల ఆందోళన... - పురుగుల మందు తాగి యువకుని మృతి...**

**- జడ్జి ముందే "మరణ వాంగ్మూలం".. - ఇంటికి తాళం వేసి పరారైన మాజీ ప్రజా ప్రతినిధి...**

**- బెదిరింపుల కారణమే నా కొడుకు మృతి... - మా కుటుంబానికి ప్రాణహాని ఉందంటూ ఫిర్యాదు...**

**సూర్య రామడుగు**

గత నాలుగు రోజుల క్రితంపురుగుల మందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి ఓ యువకుడు మృతి చెందాడు.ఇంతకీ ఆ గ్రామంలో ఏం జరిగింది? పోలీస్ పహారా మధ్యన ఆ యువకుడి మృతదేహం అంత్యక్రియ లు జరగడంలో ఆంతర్యం ఏంటి.. దీనితో ఆ గ్రామంలో శుక్రవారంటెన్షన్ వాతావరణం నెలకొవడంపై గ్రామస్తుల్లో చర్చ మొదలైంది.. అసలు యువకుడు క్రిమిసంహారక మందు తాగి మృతి చెందడానికి కారణం ఎవరు.. స్వయంగా జడ్జి వచ్చి మరణవాంగ్మూలం తీసుకోవడం.. ఆ గ్రామానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధి ఇంటికి తాళం వేసి పరార్ కావడం ఆ మాజీ ప్రజా ప్రతినిధి ముందు పోలీస్ పహారా పై సర్వత్ర చర్చ కొనసాగడం పై సూర్య ప్రత్యేక కథనం... వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా రామడుగు మండలం దేశరాజు పల్లి గ్రామంలో గత 4 రోజుల నుండి టెన్షన్ వాతావరణం నెలకొంది.. ఓ బలహీన వర్గాలకు చెందిన యువకుడు క్రిమిసంహారక మందు సేవించి మృతి చెంద డంతో స్వయంగా జడ్జి మరణ వాంగ్మూలం తీసుకున్నట్లు సమాచారం.. ఇదే గ్రామానికి చెందిన ఓ మాజీ ప్రజా ప్రతినిధి కాలువ కొమురయ్య కుమారులైన కాల్వ వెంకటేష్ కాలువ రమేష్ లను గత నవంబర్ నెలలో తమ ఇంటికి వచ్చి తమపై దాడి చేసితీవ్రంగా కొట్టి కుటుంబాన్నిచంపుతానని బెదిరించాడని ఆ మాజీ ప్రజా ప్రతినిధిపై కొమురయ్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేసికేసు కూడా చేశారు... మాజీప్రజా ప్రతినిధి పై నమోదైన కేసును రాజీ కావాలని లేదంటే ఎప్పటికైనా చంపుతానని కొమురయ్య కుమారులైన కాలువ వెంకటేష్ కాల్వ రమేష్ లను బెదిరించి తమ కుటుంబాన్ని అంతం చేస్తానని బెదిరించినట్లు తండ్రి కొమరయ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపాడు. దీంతో ఈ నెల 27న ప్రాణభయంతో కుమా రుడు కాలువ రమేష్ 30 క్రిమిసంహారక మందు పొలం వద్ద సేవించాడు.. గ్రామస్తులు కుటుంబ సభ్యులకు తెలపడంతో హుటాహుటిన కరీంనగర్ లోని లో ఆసుపత్రికి తరలించగా గురువారం రాత్రి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు... కాగా దీనికంతటికి కారణం ఆ గ్రామానికి చెందిన ఓ మాజీ ప్రజాప్రతినిధి బెదిరింపుల వల్లనే నా కొడుకు కాలువ రమేష్ మృతి చెందాడని అంతేకాకుండా నాకు నా కుటుంబ సభ్యులకు ఇంకా ప్రాణభయం ఉందం టూ శుక్రవారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్లో మృతుడి తండ్రికాలువ కొమురయ్య ఫిర్యాదు చేయగా ఎస్సై రాజు ఆధ్వర్యంలో మాజీ ప్రజా ప్రతినిధి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. శుక్రవారం గ్రామంలో మృతుడు కాల్వ రమేష్ యువకుని దహన సంస్కారాలు పూర్తి అయ్యే




వరకు పోలీసులు ఎస్కార్ట్ వాహనంలో వచ్చి పోలీసు పహార మధ్యన ఉండడం వెనుక ఆంతర్యంఏమిటని ప్రజలు చర్చించు కుంటు న్నారు. మృతుడు పురుగుల మందు ఈనెల 27న సేవించగా ఆ రోజు నుండి గ్రామ మాజీ ప్రజా ప్రతినిధి ఇంటి కి తాళం వేసి పరారీలో ఉన్నట్లుగ్రామస్తులు చెబు తున్నారు. మృతుడు పురుగుల మందు సేవించి నప్పటి నుండి పోలీసులు మృతుడి దహన సంస్కారాల వరకు దేశరాజు పల్లి గ్రామంలో పహారా కాయడం వెనుక బలమైన కారణం ఏదో ఉంటుందని గ్రామస్తులు తీవ్ర స్థాయిలో చర్చిం చుకుంటున్నారు. ఇది ఇలా ఉంటే మృతుడు పురుగుల మందు సేవించిన అనంతరం ఆస్పత్రి కి తరలించిన తర్వాత స్వయంగా జిల్లా జడ్జి చికిత్స పొందుతున్న కాలువ వెంకటేష్ నుండి మరణ వాంగ్మూలం తీసుకున్నట్లు తెలిసింది. మరి గ్రామంలో ఇంత తతంగం జరుగుతుండ డంతో గత నాలుగు రోజుల నుండి టెన్షన్ వాతావరణ నెలకొంది. ఎప్పుడు ఏం జరుగుతుం దోనని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అంగ, అర్థ బలం ఉంటేనే టికెట్

**- అన్ని పార్టీలది అదే దారి - డబ్బున్న అభ్యర్థులకే రెడ్ కార్పెట్**

**సూర్య, హుజురాబాద్**

ఫిబ్రవరి 11న జరిగే పురపాలక రెండవ విడత సాధారణ ఎన్నికల్లో పార్టీ కోసం కృషి చేస్తున్న నాయకులకో, సీనియర్ కార్యకర్తలకు టికెట్లు ఇవ్వకుండా కేవలం అంగ, అర్థ బలం ఉన్న వారికి మాత్రమే రాజకీయ పార్టీలు టికెట్లు కేటాయిస్తున్నాయి. చైర్మన్ పదవి ఏ వర్గానికి వచ్చిన తిరిగి టికెట్లు పొందేది మాత్రం ఆ రిజర్వేషన్లు డబ్బున్న అభ్యర్థులకు మాత్రమే అన్ని రాజకీయ పార్టీలు గెలుపు గుర్రాల పేరిట టికెట్లు కేటాయిస్తున్నాయి. హుజురాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ పదవి ఎస్సీ మహిళకు ప్రభుత్వం కేటా యించింది. దీంతో కొంతమేర పోటీ తక్కువగా ఉంటుందని ప్రజలు భావించారు. అధికార పార్టీ కాంగ్రెస్ కానీ, ప్రతిపక్ష పార్టీ బి.ఆర్.ఎస్. కానీ, ఇతర పార్టీలు అయిన కేవలం తమ బలం నిరూ పించుకోవడానికి తమ పట్టు తిరిగి నిలబెట్టు కోవడానికి పార్టీ కోసం కృషి చేసిన వారికి, సీనియర్ కార్యకర్తలకు కాకుండా కేవలం గెలుపు



గుర్రాలు అంటూ, సర్వే నివేదికలు పేరిట బాగా డబ్బున్న వారికి మాత్రమే టికెట్లు ఇస్తుండడంతో పార్టీని నమ్ముకుని జెండాలు మోసిన సామాన్య కార్యకర్తలకు అన్ని పార్టీలు మొండిచెయ్యి ఇస్తు న్నాయి. రిజర్వేషన్లు మార్పు జరగడంతో హుజు రాబాద్ చైర్మన్ పీఠంపై తాము కూర్చోవాలని కలలుగన్న ఓసి బిసి వర్గాలకు చెందిన ప్రముఖ నాయకుల ఆశలు అడియాశలు అయ్యాయి. ఎస్సీ మహిళకు కేటాయించడంతో హుజురాబాద్ ప్రాంతంలోని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఎందరో మహిళ నాయకురాలు తమకు చైర్ పర్సన్ పదవి వరిస్తుందని ఆశ పడ్డారు. రిజర్వేషన్లు ప్రకటించిన తొలినాళ్లలో చైర్ పర్సన్ రేసులో కొద్దిమంది పేర్లు ఉండగా రోజురోజుకు ఆశావాహుల సంఖ్య పెరిగింది. ఈ సమ యంలో ఎంతోమంది దళిత వర్గానికి చెందిన మహిళ అభ్యర్థులు ఆశలు పెంచుకున్నారు కానీ అన్ని రాజకీయ పార్టీలు కార్యకర్తల ప్రజాబలం కన్నా ధన బలానికి ఇక ప్రాముఖ్యతనిచ్చాయి. సర్వేల నివేదికల ప్రకారం టికెట్లు ఇస్తున్నామని గెలుపు గుర్రాలకే టికెట్లు అని చెప్పినప్పటికీ చివరికి అన్నీ "ఉన్న "వారికే టికెట్లు దక్కే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. రాజకీయ అనుభవం నిబద్ధత సీనియారిటీ ఇవేమీ అవసరం లేకుండా ధన బలం ఉన్న వారికే రాజకీయ పార్టీలన్నీ టికెట్లు కేటాయిస్తుండడంతోఈసారైనా తమకు టికెట్లు వస్తాయని ఆశపడ్డ కాంగ్రెస్, బి, ఆర్ ఎస్, బిజెపి పార్టీల నిజమైన కార్యకర్తలు నిరాశ చెందారు. రేసులో ఉన్న ఏ రేసుగుర్రం హుజురాబాద్ పరుగులో విజయం సాధిస్తుందో వేచి చూడాల్సిందే.

## కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలలో చోరీ కి ప్రయత్నం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలోని కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం గ్రామంలోని పాఠశాల ఆవరణలో తాళం వేసి ఉన్న సాయంత్రం చోరికి యత్నం చేశారు. స్టోర్ రూం తాళాలను పగలగొట్టిన వ్యక్తులు స్టోర్లోకి ప్రవేశించారు. స్టోర్లో ఏమి లభ్యం కాకపోవడంతో వస్తువులను చిందర వందర చేశారు. సీఎం స్థాయి మండల కప్ పోటీలు జరగనున్న నేపథ్యంలో పోటీలకు సంబంధించిన వస్తువులు లబిస్తాయనే ఉద్దేశ్యంతోనే చోరీకి యత్నించినట్లు తెల్సింది. పాఠశాల ప్రాంగణంలో అడుకోవడానికి వచ్చిన పిల్లలను చూసిన వ్యక్తులు పరారైనట్లు తెల్సింది. చిల్లర దొంగల పనిగా స్థానికులు బావిస్తున్నారు.

## ఘనంగా సమ్మక్క-సారలమ్మ జాతర...

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం శాంతినగర్ గ్రామంలో సమ్మక్క-సారలమ్మ జాతర కన్నుల పండువగా సాగింది. జాతరలో భక్తులు అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. వనదేవతల ఆగమనం, గావు పట్టడం వంటి క్రతువులను వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించి దర్శించుకున్నారు. ఈ వేడుకలో గ్రామ స్థులతో పాటు మండల స్థాయి నాయకులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

## రెండు బైక్‌లు ఇద్దరికి తీవ్ర గాయాలు

**సూర్య - ఎలిగేడు**



సుల్తాన్ పూర్ గ్రామంలో శుక్ర వారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎదురుదురుగా రెండు బైక్‌లు డీ కొన్నాయని ఎ ఎస్ ఐ శ్రవణ్ కుమార్ తెలి పారు. ఆయన కథనం ప్రకారం లాలపల్లి గ్రామానికి చెందిన నల్లా శ్రీనివాస్ రెడ్డి (36) ఆర్మీ లో పనిచేస్తు సమ్మక్క, సారలమ్మ దైవ దర్శానికి వచ్చాడు. దర్శనం అనంతరం అత్తగారి ఇంటికి తిరిగి వెళ్లే క్రమం లో ప్రమాదం జరిగిందన్నారు.సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన పెద్ది పోచాలు (46) అనే వ్యక్తి వ్యవసాయం చేస్తూ ఉంటాడు. గ్రామం లో ఎదో పని పై వెళ్లి గ్రామానికి తిరిగి వచ్చే క్రమం లో ప్రమాదం చోటు చేసుకుంది.కాగా ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీస్‌లు వచ్చి ఇద్దరిని హుటా హుటిన కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించారు. విరి లో శ్రీనివాస్ రెడ్డి పరిస్థితి విషమంగా ఉండన్నారు.

## నా కొడుకు మృతికి కారణమైన వారిని శిక్షించండి..

**- మాజీ ప్రజా ప్రతినిధి పై తండ్రి ఫిర్యాదు**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం దేశరాజు పల్లి గ్రామా నికి చెందిన కాల్వ రమేష్ 30 యువకుడు ఈనెల 27న పొలం వద్ద పురుగుల మందు సేవించి ఈనెల 29 గురువారం రాత్రి ఆసు పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. తన కుమారుని తీవ్రంగా కొట్టి చంపుతానని బెదిరించడంతోనే మృతికి కారణమైన గ్రామ మాజీ ఎంపిటిసి వంచ మహేందర్రెడ్డిని చట్టపరమైన చర్య తీసుకొని తనకు న్యాయం చేయాలని తండ్రి కొమురయ్య ఎస్సై రాజు కు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

## జాతర స్థలములో నాది సాగముంది

**- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

**సూర్య, వీణవంక**



వీణవంక జాతర నిజంగా ఎండో మెంట్ దేనని, నాకు ఈ స్థలములో సగ భాగముందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. నన్ను ఎంత మంది ఇబ్బంది పెట్టిన నేను ఈ జాతర అభివృద్ధికి లక్షల్లో ఖర్చు చేశానని, ఇది నాది, నీది అనకుండా దేవునికి చేసిన సేవ అని అన్నారు. ఆయన వెంట మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, వైస్ సర్పంచ్ మహేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు చట్టలపై అవగాహనా పెంచుకోవాలి

**సూర్య ఎలిగేడు**



ప్రతి ఒక్కరు చట్టాలపై పూర్తి అవగాహనా పెంచుకోవాలని తహ సీల్దార్ యాకన్నా అన్నా రు. శుక్రవారం మండ లం లోని శివపల్లి లో జరిగిన పౌర హక్కుల దినోత్సవం లో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో అంటరాని తనం, కులావివక్ష పాటించ వద్దని అలాంటప్పుడు చట్టానికి ఎవ్వరు అతిధులు కారని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనా పై ఆరతీశారు.ఈ కార్యక్రమం లొ ఎంపీడీవో భాస్కర్ రావు, గ్రామ సర్పం చ్ దుగ్యాల వాణి, వార్డు సభ్యులు, ఎ ఎస్ ఐ శ్రీనివాస్, సంఘం నాయ కులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజు కమ్యూనిటీ భవనానికి భూమి పూజ...

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం అడవి పదిర గ్రామంలో సర్పంచ్ గుర్రపు స్వరూప నరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రాజ్యసభ సభ్యులు దివికొండ దామోదర రావు నిధులతో ముదిరాజు కమ్యూనిటీ భవనానికి భూమి పూజ చేసి నిర్మాణంకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముదిరాజు సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు గ్రామ వార్డు మెంబర్లు నాయకులు పాల్గొన్నారు.

# సమ్మక్క శౌర్యం సారలమ్మ ధైర్యం

## - వీరత్వానికి ప్రతీకలుగా వనదేవతలయ్యారు.- మాజీ జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్

**సూర్య జూలపల్లి.**

సమ్మక్క- సారలమ్మలు ధీర వనితలు నారీభేరి మోగించి వీరత్వానికి ప్రతీకలు నమ్మిన జనం కోసం, నమ్ముకున్న విలువల కోసం, జాతి ఆత్మాభిమానం కోసం కాకతీయ సేనలకు ఎదురొడ్డి నిలిచి అపార పోరాట పటిమను ప్రదర్శించి ప్రాణాలు త్యజించి అందరి హృదయాల్లో వన దేవతలుగా నిలిచారని జూలపల్లి మాజీ జెడ్పిటిసి సభ్యులు బొద్దుల లక్ష్మణ్ అన్నారు. సమ్మక్క సారలమ్మ మహా జాతరను పురస్కరించుకొని అబ్బాపూర్ పోచమ్మ గుట్టకు వెలిసిన వనదేవతల గద్దెలను సందర్శించి శుక్రవారం మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనదేవతల చల్లని చూపు ప్రజలపై మెండుగా ఉండాలని ప్రకృతి సహకరించి ప్రజలంతా సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో, పసిడి పంటలతో విలసిల్లాలని కోరినట్లు తెలిపారు.మట్టిలో కలిసిపోయి పుడమితల్లిని పుణ్యభూమిగా మార్చి ఆదివాసుల కోసం అసువులు బాసి సమ్మక్క సారలమ్మలు దేవతలయ్యారని,తెలంగాణలో నిజాం నిరంకుశ పాలనపై జమీందారు, దేశ్‌ముఖ్‌ల దౌర్జన్యాలు,దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా వెల్లువెత్తిన నక్సల్బరీ ఉద్యమాలు,తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలోనూ సమ్మక్క- సారలమ్మల పోరాట స్ఫూర్తి కనిపిస్తుందని పేర్కొన్నారు.ఆయనను జాతర కమిటీ సభ్యులు, సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించారు.





# అమ్మవారి చల్లని చూపు ప్రజలందరి పై ఉండాలి

## - కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్

**సూర్య నిజాంసాగర్**

– బేడీల మైసమ్మ తల్లి అమ్మవారి చల్లని చూపు జిల్లాలోని ప్రజలందరి పై ఉండాలని కోరుకున్నట్లు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం జుక్కల్ నియోజకవర్గం నిజాంసాగర్ మండలంలోని గోర్గల్ గ్రామ శివారులో గల బేడీల మైసమ్మ తల్లి ఆలయాన్ని ఆయన దర్శించుకున్నారు. అనంతరం డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడారు. బేడీల మైసమ్మ తల్లి చల్లని చూపుతో జిల్లాలో వర్షాలు పుష్కలంగా కురువాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో ఉన్న అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంతా కలిసికట్టుగా పని చేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బంజపల్లి సర్పంచ్ ఏలే సుగుణమ్మ, ఉప సర్పంచ్ అనీస్ పటేల్, వార్డు మెంబర్లు కృష్ణ మూర్తి, సాయిలు, కిషోర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాండ్ల రమేష్, రాములు, ధీరు భాయ్, జమీల్, మౌలాజీ, చాకలి రాములు, కార్యకర్త లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# స్జీటీ సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక..

**సూర్య బాన్సువాడ రూరల్.**

బాన్సువాడ పట్టణంలో ఎస్జీటీ సంఘం బాన్సు వాడ మండల నూతన కమిటీని జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యాల సంతోష్ ఆధ్వర్యంలో శుక్ర వారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షునిగా పవార్ హీరాలాల్‌ను,ప్రధాన కార్య దర్శిగా పోతుగంటి వార్ హను మాన్లును,గౌరవ అధ్యక్షులుగా బెజగం వెంకటరమణను, కోశాధి కారిగా నంద్యాల రవి కుమార్‌ను ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా విజయ్, సిహెచ్ విజయ్ కుమార్, శ్రీనివాస్ నాయక్‌లను నియమించారు.సలహా దారులుగా సంజయ్ కుమార్, వాజిద్ అలీ, ఉమ్రుద్దీన్‌లను,సంయు క్త కార్యదర్శులుగా శ్రీకాంత్, షహీద్, నాగరాజులను ఎన్నుకున్నారు. మహిళా కార్యదర్శిగా సవిత,స్వర్ణలతలను, మహిళా ఉపాధ్యక్షులుగా సుకన్య, జరినా బేగంలను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యాల సంతోష్ మాట్లాడుతూ,ఎస్జీటీ ఉపాధ్యాయులను ఏకం చేసి వారి హక్కుల సాధన కోసం పోరాటం చేయడంలో ఎస్జీటీ సంఘం ఎల్లప్పుడూ ముందుం టుందని తెలిపారు.



# సమ్మక్క-సారలమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి..

## - నిలువెత్తు బంగారం సమర్పించిన ఎమ్మెల్యే

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండలం హన్మంతునిపేటలో శుక్రవారం సమ్మక్క, సారలమ్మల జాతర మహోత్సవం సందర్భంగా గద్దెలపై కొలువు తీరిన వనదేవతలకు ఎత్తు బంగారం తో మొక్కలను చెల్లించుకున్న అనంతరం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడే కొలువై ఉన్న గోవిందరాజు, పడిగిద్ద రాజును ఎమ్మెల్యే విజయరమణ రావు దర్శించుకొని మొక్కలు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు పెద్దపల్లి నియోజకవర్గంలోని నిరుకుల్ల, కొలనూరు మిరజాంపేట, హన్మంతునిపేట నారాయణ పూర్, తరుకల మద్దికుంట, పెద్దరాతపల్లి,పలు గ్రామాల్లో సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం నూతనంగా దాదాపు 8 కోట్ల పై చిలుకు రూపాయల నిధులతో తారు రోడ్లు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆయా గ్రామాలలో అధికారులు మరియు జాతర కమిటీ సభ్యులు మెరుగైన సౌకర్యాలు కల్పించారని అభినందించారు. అలాగే ఆ అమ్మవార్ల ఆశీస్సులతో పెద్దపల్లి నియోజకవర్గం ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పాడి పంటలతో రైతులందరూ ఆనందంగా ఉండాలని అమ్మవర్లను వేడుకోవడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో చైర్మన్ సుధాకర్ రావు, సర్పంచ్ లు మ్యాడగోని శ్రీనివాస్, సంపత్ రావు, ఉపసర్పంచ్ కుమార్ కాంగ్రెస్ నాయకులు తిరుపతిరావు, ప్రజాప్రతినిధులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు యువకులు మరియు గ్రామస్తులు మరియు భక్తులు పాల్గొన్నారు.



# బీజేపీ లో చేరిన మాజీ ఎంపీపీ

**సూర్య,భీమ్‌గల్**

మున్సిపల్ ఎన్నికల వేళ భీమ్‌గల్ లో బీఆర్ఎస్ పార్టీ బిగ్ షాక్ తగిలింది. భీమ్‌గల్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీని నమ్ముకుని ఉన్న మాజీ ఎంపీపీ కొండ గోదావరి కుటుంబానికి మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చేందుకు నిరాకరించినట్లు సమాచారం మొదటి నుండి పార్టీని నమ్ముకుని ఉన్న తనకు పార్టీ మొండి చెయ్యి ఇవ్వడం తో షాక్ కు లోనైన కొండ గోదావరి అనుకోకుండా బీజేపీ అక్కున చేరింది. నామినేషన్ చివరి రోజు వరకు టికెట్ కొరకు చేసిన ప్రయత్నాలు విఫలం కావడం, చివరికి బీజేపీ నాయకులు పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది. రాజకీయ నేపథ్యం ఉన్న కొండ ప్రకాష్ గౌడ్ కుటుంబం టికెట్ నిరాకరణ విషయం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఎలాగైనా తాను పోటీలో నిలబడి తన విలువ ఏంటో నిరూపించుకునేందుకు బీజేపీ లో చేరి నామినేషన్ చివరి సమయంలో పట్టణంలోని ఐదో వార్డు నుండి బీజేపీ బలపరిచిన అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. బీజేపీ లో చేరిన మాజీ ఎంపీపీ కొండ గోదావరి ని బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం పార్టీ లో చేర్చుకున్నారు. మాజీ ఎంపీపీ తో పాటు ఆమె కుమారులు కొండ రాము గౌడ్, కొండ నర్సా గౌడ్ సహా పలువురు బీజేపీ లో చేరారు.ఈ సందర్భంగా వారికి కండువాలు వేసి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కనికరం మధు, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ పూస రాజు భీంగల్ పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమ్మర్ పల్లి లో బ్రహ్మంగారి కళ్యాణ మహోత్సవలు

**సూర్య కమ్మర్ పల్లి**



కమ్మర్ పల్లి మండల కేంద్రంలో శ్రీ గిరి క్షేత్రంలో ఆదివారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గోవిందమ్మల కళ్యాణ మహోత్సవ జాతర వేడుకలను నిర్వహించనున్నట్లు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు భోగ రామస్వామి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారిని శ్రీగిరి క్షేత్ర ఆలయానికి తీసుకువచ్చామని,గత మూడు రోజుల నుండి ప్రత్యేక పూజలు,యజ్ఞ హోమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.జాతర వేడుకలు మూడు రోజులు ఘనంగా నిర్వహిస్తున్నామని, రథయాత్ర ఊరేగింపుగా జరుగుతుందని తెలిపారు. గ్రామ ప్రజలందరికీ అన్నదాన సత్ర కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఆరోగ్య సేవలు అందించేందుకు కాయ కల్పన

**సూర్య,లింగంపేట్**



ప్రజలకు ఆరోగ్య సేవలు అందించేందుకే కాయ కల్పన ప్రోగ్రాం చేపట్టడం జరిగిందని ఉత్తునూర్ ఆరోగ్య కేద్రం వైద్యులు సాయికుమార్ తెలిపారు.అయన శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలో ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని కాయకాల్ప కార్యక్రమంలో బాంగంగా సందర్శించారు.లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామంలో లింగంపేట్ ఆరోగ్య కేంద్రం నుండి ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలు,అందాల్సిన సేవలపై ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమబిందును అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్య కేంద్రానికి ఇంక ఏమైన వసతులు అవసరమున్నాయని డాక్టర్ ను అడిగి తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ఫారిదా,యాదగిరి,ప్రదీప్,సుభాష్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# "సమ్మక్క సారలమ్మ" వనదేవతలకు నీరా"జనాలు"

## - అమ్మవార్లను దర్శించుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
## - నిలువెత్తు "బంగారం"తో మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

**సూర్య రామడుగు**



రామడుగు మండలం గుండి గోపాలరావుపేట లో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ వన దేవతలను డిసిసి అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దర్శించుకుని అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. ఈనెల 28న రాష్ట్రవ్యాప్తం గా సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభమైంది. కాగా బుధవారం రామడుగు మండలంలోని గుండి గోపాలరావుపేట తిరుమలాపూర్ షానగర్ రామడుగు గ్రామాలలో సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభమయ్యాయి. బుధవారం సారలమ్మ దేవతను గురువారం సమ్మక్క వన దేవతలను సమ్మక్క సారలమ్మ గద్దెలకు కోయ పూజారులచే డప్పు చప్పుళ్ల మధ్యన అంగరంగ వైభవంగా తీసుకువచ్చారు.. బుధ గురు శు క్రవారం లోమొక్కులు చెల్లించేందుకు భక్తులు పరిసర గ్రామాల ప్రజలు కార్లు ద్విచక్ర వాహనాలు ఆటోలు తదితర వాహనాలలో కుటుంబ సమేతంగా వచ్చి సమ్మక్క సారలమ్మ దేవతల గద్దెలను దర్శించుకుని నిలువెత్తు బంగారం పిల్లాపాపలతో మొక్కులు చెల్లించు కుంటున్నారు. శివసత్తులు పూనకాలతో తూగుతూ సమ్మక్క సారలమ్మ పేరుతో గద్దెల చుట్టూ తిరిగి తమ మొక్కులు చెల్లించుకుం టున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో జాతర జరిగే స్థలంలో భక్తుల కోసం మౌలిక వసతులను పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. త్రాగేందుకు మంచినీరు మరుగుదొడ్లతో పాటు పలు సౌకర్యాలను సకల ఏర్పాట్లు చేశారు. రామడుగు మండలం గుండి గోపాల్ రావు పేట తిరుమలపూర్ రామడుగు వెలిచాల గ్రామాలలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరకు పరిసర గ్రామాల ప్రజలు తండోప తండాలుగా తరలివచ్చి జంపన్న వాగులో స్నానాలు చేసి మొక్కులు చెల్లించారు. బుధవారం సారలమ్మ దేవత గురువారం సమ్మక్క వన దేవతలను వనం నుండి జనంలోకి మేడారం కోయ పూజారులచే ఘనంగాపూజలు నిర్వహించి గద్దెలకు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు గుమ్మడి మల్లేశం ఎడవెల్లి వనజ నరేందర్ రెడ్డి మోడీ రవీందర్ గునుకొండ శైలజ అశోక్ కుమార్ వీర్ల నర్సింగరావు ఎండి మోయిజ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డిఆలయ కమిటీ నిర్వాహకులు గౌడ సంఘాల అధ్యక్షులు మేడి శ్రీనివాస్ గౌడ్ ఏగోలపు కొమురయ్య గౌడ్ ఆలయ కమిటీ నిర్వాహకులు కమిటీ సభ్యులు గ్రామస్తులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గాంధీ వర్ధంతి సందర్భంగా అన్నదానం

**సూర్య, హుజురాబాద్**

భారత జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతిని పురస్కరించుకొని శు క్రవారం హుజురాబాద్ ప్రాంతంలో యాచకులకు, నిరుపేదలకు గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించినట్లు ట్రస్ట్ చైర్మన్ జి. జగదీశ్వర్ తెలిపారు. హుజురాబాద్ మండలం ఇందిరా నగర్, సిర్సపల్లి క్రాస్ రోడ్ పరిసర ప్రాంతాలలో, డేరాలలో నివసిస్తున్న సంచార జాతుల వారికి, బస్టాండ్, రైల్వే స్టేషన్ లోని యాచకులకు అన్నదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ టి. రమేష్ కుమార్ పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ దేవతలను కుటుంబంతో దర్శనం చేసుకున్న సర్పంచ్

### - సర్పంచ్ కప్పల ప్రవీణ్

**సూర్య - ఎలిగేడు**

ఎలిగేడు-లాలపల్లె గ్రామాల శివారులోని శుక్రవారం పెళ్లి పోరు గుట్టపై నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతరను ఎలిగేడు గ్రామపంచాయతీ సర్పంచ్ కప్పల ప్రవీణ్ కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో దర్శిం చుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ముక్కులు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనానంతరం ఎలిగేడు గ్రామ ప్రజలు అష్ట ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో సంతోషంగా జీవించాలని ప్రార్థించారు. అలాగే గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు.

## క్రీడలు మానసికోల్లాసన్నీ కల్గిస్తాయి

### - సియం కఫ్ క్రీడలను ప్రారంభించిన సర్పంచ్, ఆధికారులు

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో సీఎం కప్ పోటీలను గ్రామ సర్పంచ్ పులి సత్యం, ఎంపీడీవో ఎల్ రాధ, సీఐ వెంకటేశ్వర్లు,ఎస్సై రమేష్, మండల విద్యాధికారి వినయ్ కుమార్, లు శుక్రవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలు వల్ల శారీరక ధృఢత్వంతో పాటమానసికొల్లాసం కల్గుతుంది అని,క్రీడల ద్వారా మంచి దారిలో నడిచెందుకు సాదనంగా పనిచేస్తాయని అన్నారు. ఆటలు ప్రశాంత వాతావరణంలో జరుపుకుని, గెలుపు ఓటములు సమానంగా చూస్తూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బత్తుల క్రాంతి, మండల పరిషత్ సిబ్బంది పలువురు నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామిని సద్వినియోగం చేసుకోవాలి

### - సర్పంచ్ అరుకాల నవీన్ కుమార్

**సూర్య, ఇల్లంతకుంట**

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వం కల్పిస్తున్న గ్రామాభివృద్ధి కై,పనులను చేయుటకు గ్రామస్థులు సద్వినియో గం చేసుకోవాలని సర్పంచ్ అరుకాల నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని అనంతగిరి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను సర్పంచ్ నవీన్ కుమార్,ఉపసర్పంచ్ తిప్పరవేణి బాలకిషన్‌లు కలిసి ప్రారం భించారు. ఈ సందర్బంగా మాట్లాడారు. ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామస్థులు, పాల్గొన్నారు.

## అమ్మవార్లను దర్శించుకున్న నాయకులు

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం బాబాయ్ చెరువు తండ గ్రామంలో సర్పంచ్ సుధాకర్ ఆధ్వర్యంలో పూజారి భూక్యా భరత్ సమ్మక్క సారక్క వన దేవతల జాతర లో బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు నాయకులు గుగులోతు సురేష్ నాయక్,వీర్నపల్లి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సామల్ల దేవ రాజ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, దర్శనాల రామస్వామి అమ్మవా ర్లను దర్శించుకున్నారు.ప్రజలందరూ పచ్చని పాడిపంటలతో, సుఖశాం తులతో, ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. వారి వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాములునాయక్, వార్డు సభ్యులు మూడవత్ రాజేష్ ,బానోతు రాజు, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు అజ్మీర రాజు ఫీల్డ్ అసిస్టెంట్ రాజు,ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపల్ వార్... ముగిసిన నామినేషన్లు

### - 12 వార్డులకు 74మంది, 100 నామినేషన్లు.

**సూర్య,రాయికల్**

రాయికల్ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల గడువు శుక్రవారం ముగిసింది. చివరి రోజు 57 మంది వివిధ వార్డులలో అభ్యర్థులుగా నామినేషన్ వేశారు. మొత్తం 74 మంది 100 దరఖాస్తులు సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ తరపున 26,బిఆర్ఎస్ 19,బిజెపి 18,జనసేన 6,స్వతంత్ర 5, మొత్తం 74 మంది ఆయా పార్టీల తరపున వివిధ వార్డుల అభ్యర్థులు గా నామినేషన్ లు వేశారు. కాగా జనవరి 31న నామినేషన్లను పరిశీలిస్తారు. ఫిబ్రవరి 3 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉండగా, అదే రోజు ఫైనల్ అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తుంది ఈసీ. ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికలకు పోలింగ్ జరగనుండగా, 13న కౌంటింగ్ జరుగనుంది.

## అసిస్టెంట్ లోకోపైలట్ కు అభినందన

### - ఏముండ రాజును అభినందిస్తున్న సర్పంచ్ వీర్ల నర్సింగరావు.

**సూర్య రామడుగు**

రామడుగు మండలం వెలిచాలకు చెందిన ఎముండ్ల రాజు రైల్వేలో అసిస్టెంట్ లోకోపైలట్ ఉద్యోగం సాధించినందుకు సర్పంచ్ వీర్ల నర్సింగారావు శుక్రవారం అభినందించారు. రాజు స్థానికంగా ఉన్న ప్రైవేట్ స్కూల్లో పదో తరగతి వరకు, హైదరాబాద్ లో డిప్లొమా, బీటెక్ పూర్తిచేసి గతేడాది రైల్వే ఉద్యోగానికి ఎగ్జామ్ రాశాడు. ఇటీవలి ఫలితాల్లో రాజు అసిస్టెంట్ లోకో పైలట్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. రాజు ఉన్నతికి కృషిచేసిన తల్లిదండ్రు లను జీపీ పాలకవర్గం శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్లమ్మల వసంత, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## చాయ్ కొట్టును ప్రారంభించిన సర్పంచ్ పులి సత్యం

**సూర్య చందుర్తి**

చందుర్తి మరిగడ్డ ప్రధాన రహదారి పక్కన ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన హైదరాబాద్ ఇరానీ చాయ్ కేఫ్ ను గ్రామ సర్పంచ్ పులి సత్యం గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగాల తిరు మల్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మరిగడ్డ సర్పంచ్ దూది మనీషా-శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీమ్, గ్రామపుర ప్రముఖులు, యువకులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ 10 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా అంతటి పుష్పలత

**సూర్య - సుల్తానాబాద్**

సుల్తానాబాద్ మున్సిపల్ 10 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ భార్య, మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. గాంధీనగర్ లోని గాంధీ విగ్రహం నుండి అనుచరులు, కాంగ్రెస్ కార్యకర్తలతో భారీ ర్యాలీగా బయ లుదేరిన పుష్పలత స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అట్టహాసంగా నామి నేషన్ దాఖలు చేశారు. ఆమె వెంట రైస్ మిల్లర్ల అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పల్లా మురళి, రిటైర్డ్ టీచర్ అల్లం సత్యనారాయణ ఉన్నారు.

## సుల్తానాబాద్ మున్సిపల్కు 139 నామినేషన్లు దాఖలు

**సూర్య - సుల్తానాబాద్**

సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా శుక్రవారం చివరి రోజు కౌన్సిల్ స్థానాలకు 78 నామినేషన్లు దాఖలు కాగా, మొత్తం 139 నామినే షన్లు దాఖలు అయ్యాయని కమిషనర్ తిప్పరాజు రమేష్ తెలిపారు. చివరి రోజు 1వ వార్డు -4, 2వ వార్డు -4, 3వ వార్డు -3, 4వ వార్డు -5, 5 వ వార్డు -3, 6 వ వార్డు -11, 7 వ వార్డు -6, 8 వ వార్డు -7, 9 వ వార్డు -10, 10వ వార్డు -3, 11వ వార్డు -5, 12 వ వార్డు-6, 13 వ వార్డు-4, 14 వ వార్డు -4, 15 వ వార్డు -3 నామినేషన్లు స్వీకరించారు. మూడు రోజులలో నేటి వరకు ఇంటి పన్నులు, నల్లా బిల్లులు, సర్టిఫికేట్ ఫీజు ద్వారా రూ.10,07,540/-, నామినేషన్ డిపాజిట్ల ద్వారా రూ. 1,08,750/- లతో కలిపి మొత్తం రూ 11,16,290/- ఆదాయం పురపాలిక సంఘానికి సమకూరినట్లు కమిషనర్ రమేష్ తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**సూర్య, హుజురాబాద్.**

హుజురాబాద్ పట్టణానికి చెందిన మైనార్టీ నాయకుడు ఎండి అప్సర్ తల్లి ఇటీవల మృతి చెందగా శుక్రవారం రాత్రి ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరు వెంకట్ ఆయనను సందర్శించి పరామర్శించారు. ఆమె మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెంట మైనార్టీ నాయ కులు తౌసిఫ్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా సమ్మక్క-సారలమ్మ జాతర...

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం బాబాయి చెరువు తండ గ్రామంలో సమ్మక్క సారలమ్మ మొక్కుబడులు సమర్పించుట శుక్రవారం బాబాయి చెరువు తండ నిర్వా హకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. సమ్మక్క-సారలమ్మ జాతర కన్నుల పండువగా సాగింది. జాతరలో భక్తులు అమ్మవార్లకు మొక్కులు చెల్లించు కున్నారు. వనదేవతల ఆగమనం, గావు పట్టడం వంటి క్రతువులను వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించి దర్శించుకున్నారు. ఈ వేడుకలో గ్రామ స్థులతో పాటు మండల స్థాయి నాయకులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

## జమ్మికుంట మున్సిపాలిటీ భారీగా నామినేషన్లు

**సూర్య జమ్మికుంట**

వచ్చే నెల జరగనున్న జమ్మికుంట మున్సిపాలిటీకి చివరి రోజున భారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి గురువారం వరకు 99 నామినేషన్లు రాగా చివరి రోజున 30 వార్డులలో ప్రధాన పార్టీ లయినా కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి అభ్యర్థులతో పాటు పలువురు స్వతంత్ర అభ్యర్థులు కూడా పెద్ద సంఖ్యలో నామినేషన్లను దాఖలు చేశారు పది కౌంటర్ల ద్వారా 30 వార్డు లలో నామినేషన్లను అధికారులు స్వీకరించారు కాగా నామినేషన్లు స్వీక రించడానికి ఐదు గంటల వరకు గడువు ఉండడంతో అంతకు ముందు వచ్చిన అభ్యర్థులందరి నామినేషన్లను స్వీకరించారు అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉండడంతో ఐదు గంటలు దాటినా మరో నాలుగు గంటల పాటు నామినేషన్‌లు స్వీకరించారు కాగా రాత్రి 10.30 గంటల వరకు కూడా అధికారులు పూర్తిస్థాయి సమాచారాన్ని అందివ్వలేకపోయారు.

## మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం..

### - భూ నిర్వాసితులకు పరిహారం ఇప్పించిన ఎమ్మెల్యే సత్యం.

**సూర్య రామడుగు**

రాకపోకలు సాగించే రామడుగు బ్రిడ్జ్ గత ప్రభుత్వం నిర్లక్ష్యపు వైకరితో వ్యవహరిస్తు రైతులకు నష్టపరిహారం అందించకూండానే బ్రిడ్జి పనులు మొదలు పెట్టిన మద్యలోనే అగిపోవటం జరిగింది. గత 2 సంవత్సరాల క్రింద భారి వర్షాలకు బ్రిడ్జి ముంపుకు గురై శిథిలవస్తకు చేరింది. ప్రజల ఇబ్బందులను చూసిన చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్వయంగా బ్రిడ్జి వద్దకు మీకు నష్టపరిహారం అందేలా నేను సహకరిస్త అని రైతులను ఒప్పించి మెప్పించి భారి వర్షంలో కూడ మూడు రోజులు బ్రిడ్జి వద్దనే స్వయంగా ఉండి పనులు చేయించారు.. దీనికి సహకరించిన రైతులకు అప్పుడు ఇచ్చిన మాట ప్రకారం కోటి 54 లక్షలు రూపాయలను శుక్రవారం భూ నిర్వాసితులఖాతలో జమ చేశారు..హర్షం వ్యక్తం చేస్తు రైతుల ఆద్వర్యంలో చొప్పదండి నియోజకవర్గ శాసన సభ్యులు మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజి హరీష్ నాయకులు కోల రమేష్ రైతుల ఆహ్వానం మేరకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచులు ఉప సర్పంచులు వార్డు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.